www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20 రాజన్న సిరిసిల్ల

గురువారం | 31-8-2017



విఘ్న రాజాయ..
విభిన్న రూపాయ..

- సృజనాత్మకతతో విగ్రహాలు..
- జిల్లా వ్యాప్తంగా విశేష పూజలందుకుంటున్న గణేషుడు..

సిరిసిల్లలోని పద్మనగర్‌లో కొలువుదీరిన గణనాథుడు

దృశ్యమాలిక మధ్యపేజీల్లో..

ప్రభుత్వాన్ని ప్రజల ముందు
దోషిగా నిలబెట్టాలి..

- చిటికెన వేలంత పార్టీ టీఆర్ఎస్
- సెప్టెంబర్ 4న సిరిసిల్లకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు

◆ సిరిసిల్ల టౌన్ 3

- తెలంగాణ సాధన తరువాత ఉద్యోగ, ఉపాధ్యాయుల మరో ఉద్యమం
- నేడు జిల్లా వ్యాప్తంగా భారీగా బైక్ ర్యాలీలు
- సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినం
- నల్లబ్యాడ్జీలతో నిరసనలకు సిద్ధం

సీపీఎస్ రద్దుకు పోరుబాట



సిరిసిల్లలో జాక్టో ర్యాలీ(ఫైల్)

ప్రభుత్వ ఉద్యోగులు పోరుబాట పట్టారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రోడ్డు ఎక్కనున్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా భారీగా బైక్ ర్యాలీలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 1న కలెక్టరేట్‌ను ముట్టడించి పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని నిర్ణయించారు. 1న ఉద్యోగులందరూ సామూహిక సెలవులను పెట్టారు. సీపీఎస్ విధానం వల్ల రిటైరయ్యే సమయానికి ఆసరాగా ఉండే పెన్షన్ ఎంత వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని ఉపాధ్యాయులు, ఉద్యోగులు వాపోతున్నారు. తమకు ఆర్థికనష్టం చేకూర్చే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉరకలెత్తిన ఉద్యోగులు ఇప్పుడు తొలిసారి స్వరాష్ట్రంలో తమ హక్కుల సాధనకు ఆందోళన బాట పట్టడంతో ఉద్రిక్తత నెలకొంది.

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల

9



సీపీఎస్‌రద్దు కోసం వన్‌కె రన్(ఫైల్)

నిరంతరం..
జనహితం..

- రోజూ విన్నపాల స్వీకరణ
- ఫోన్, వాట్సప్, మెయిల్ ద్వారా ఫిర్యాదులు
- త్వరలో జనహిత ప్రారంభం

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల 9



జనహితంపై చర్చిస్తున్న కలెక్టర్



రోడ్ల విస్తరణలో
కదలిక..

- కొలతల సేకరణ చేపట్టిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది

◆ వేములవాడ 20

నిత్యం స్కూల్ బస్సుల తనిఖీలు

● వై. కొండల్‌రావు,
జిల్లా రవాణాశాఖ అధికారి రాజన్న సిరిసిల్ల జిల్లా



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని స్కూల్ బస్సులను నిత్యం తనిఖీలు చేస్తూ ఫిట్‌నెస్ బస్సులపై కేసుల నమోదు చేస్తున్నాం. ఇతర అవసరాలకు స్కూల్ బస్సులను వినియోగిస్తే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నాం. జిల్లావ్యాప్తంగా 169 స్కూల్ బస్సులు ఉండగా అందులో 30 ఫిట్‌నెస్ లేని వాటిగా గుర్తించాం. అలాగే మరో 26 బస్సులు పనికి రాకుండా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ఆరు నెలలకొకసారి పాఠశాల యజమానులతోపాటు డ్రైవర్లకు శిక్షణ అందిస్తున్నామని జిల్లా రవాణాశాఖ అధికారి వై కొండల్‌రావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో స్కూల్ బస్సులు ఎన్ని నడుస్తున్నాయి..?

అధికారి: జిల్లా పరిధిలో 169 స్కూల్ బస్సులు ఉండగా అందులో 26 బస్సులు పనికి రాకుండా ఉండగా 30బస్సులకు ఫిట్‌నెస్ లేకపోవడంతో యజమానులకు నోటీసులు అందించి ఆర్‌సీలను తొలగించాం.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సులను తనిఖీలు చేస్తున్నారా.. ?

అధికారి : జిల్లావ్యాప్తంగా రోడ్డు రవాణాశాఖ అధికారుల బృందం పర్యటిస్తూ ప్రతివారం స్కూల్ బస్సులను తనిఖీలు చేస్తూ డ్రైవర్లకు సూచనలు, సలహాలు అందిస్తున్నాం. ఆర్‌సీ నిబంధనల ప్రకారం బస్సులో పిల్లలను ఎక్కించుకొని తీసుకపోవడంతో పాటు నిబంధనలను పాటించకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఎన్ని బస్సులను సీజ్ చేశారు.?

అధికారి : జిల్లాలో కండీషన్ లేని మూడు బస్సులను సీజ్ చేయడంతోపాటు బడిపిల్లల కోసం వినియోగంచే బస్సుల్లో ఇతర అవ సరాల కోసం వినియోగిస్తున్న మరో మూడు బస్సులను పట్టుకొని కేసులు నమోదు చేశాం. దీంతోపాటు రూ.లక్ష 50వేల వరకు జరిమానా విధించాం. 20 బస్సులపై ఓవర్‌లోడ్‌తో పాటు చిన్న కేసులను నమోదు చేసి జరిమానా విధించాం.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సుల్లో ఉండాల్సిన నిబంధనలు ఏమిటి.?

అధికారి : స్కూల్ బస్సులల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని పరికరాలు అందుబాటులో ఉండాలి. ఫస్ట్‌ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక యంత్రం, రైలింగ్, ఎమర్జెన్సీ ద్వారం, బస్సు చుట్టూ పిల్లల చిత్రాలు అన్ని రకాల ఇండికేటర్లు, లైట్లు, హ్యాండ్‌బ్రేక్‌లతో పాటు విదార్థులు కూర్చునేందుకు సీట్లు ఉండాలి.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సుల నిర్వహణపై శిక్షణ అందిస్తున్నారా.?

అధికారి : ప్రైవేట్ పాఠశాలల యజమానులు, డ్రైవర్లకు ప్రతి ఆరునెలలకొకసారి శిక్షణ అందించడంతో పాటు బస్సులల్లో ఉండే సౌకర్యాలతో పాటు నడిపే విధానాలపై శిక్షణ ఇస్తున్నాం. ఐదు సంవత్సరాలు అనుభవం ఉన్న డ్రైవర్లనే పెట్టుకునే విధంగా చూస్తున్నాం.



ఉద్యోగ పర్వం

ఆరోగ్య భద్రత

● ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వ అండ
● వెల్‌నెస్ సెంటర్లు మరిన్ని పెంచితే ప్రయోజనం
● హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగ సంఘాలు
● రీయింబర్స్ కంటే ఉత్తమమైనది..

ఇల్లంతకుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంప్లాయిమెంట్ హెల్త్‌స్కీమ్ (ఈహెచ్‌ఎస్) పథకం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులతోపాటు పెన్షనర్లు, వారి కుటుంబసభ్యులకు ఆరోగ్య భద్రత కల్పించారు. ఈ హెల్త్‌కార్డులు ఉన్నవారికి కార్పొరేట్ ఆసుపత్రిలో నగదురహితంగా వైద్యం అందిస్తారు. ఈ విధానంపై అప్పటి ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం 2013లో మార్గదర్శకాలు జారీచేసింది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ దీనిని మరింత పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉద్యోగ, ఉపా. ధ్యాయ, పెన్షనర్ల వేతనం నుంచి ఎలాంటి రుసుము చెల్లించకుండానే పూర్తినగదు రహిత చికిత్స చేసే విధంగా 26-03-2015న జీవో 24ను తీసువచ్చారు. ఈ విధానంలో మొదట ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్లలో పరీక్షలు నిర్వహించుకోవాలి. అనంతరం వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలి. ఈ పథకాన్ని అమలు చేసే బాధ్యతలను ఆరోగ్యశ్రీ హెల్త్‌ట్రస్ట్‌కు ప్రభుత్వం అప్పగించింది. ఉద్యో గులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారితో పాటు కుటుంబసభ్యులకు ఈ పథకం వర్తించేలా ఉత్వర్వులు జారీ చేశారు. కుటుంబంలో భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగులు అయితే ఒక్కరు మాత్రమే సభ్యులుగా చేరాలి. కుటంబంలోని సభ్యులందరి పేరుమీదుగా కార్డులను జారీ చేస్తారు.



● అన్ని వ్యాధులకు చికిత్స

హెల్త్‌కార్డు పొందిన వారికి ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ కింద అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు చేస్తారు. కార్పొరేట్, ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉచి తంగా వైద్యంతోపాటు పరీక్షలు, మందులు ఇస్తారు. ఇందుకు సంబంధించి ఎలాంటి ఆదాయ పరిమితులు లేవు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం తీసుకవచ్చిన నూతన ఆరోగ్య భద్రత పథకంపై ఉద్యోగ, ఉపాధ్యాయవర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.





వెల్‌నెస్ కేంద్రాల సంఖ్యను పెంచాలి

● కందుకూరి దయానంద్,
ఎస్టీయూ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈహెచ్‌ఎస్ బాగుంది. గతంలో ఉన్న మెడికల్ రీయింబర్స్‌లో కొంత అవినీతికి ఆస్కారంతోపాటు కాలయాపన జరిగేది. నూతన విధానంలో ఇలాంటి అవకాశాలు లేవు. కొత్తగా ఏర్పడిన జిల్లాలలోను వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటుచేసినట్లయితే సత్వరమే వైద్యం అందే అవకాశం ఉంది. అన్ని సంఘాల పోరాటాల వల్లనే ఈ స్కీం వచ్చింది..

అన్ని ఆసుపత్రులకు వర్తింపజేయాలి

● పొత్తూరి దేవదాస్, బీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు



ప్రభుత్వం నిర్ణయించిన ఆసుపత్రులకు కాకుండా అన్ని కార్పొరేట్ ఆసుపత్రులకు వర్తింపజేయాలి. పథకంలో ఉన్న లోటుపాట్లను సరిచేసినట్లయితే ఉద్యోగులకు బాగా ఉపయోగపడుతుంది. కార్పొరేట్ ఆసుపత్రులు కొన్ని సహకరించడం లేదు. తమ ఆసుపత్రిలో ఈ వైద్యం చేయలేమని పేర్కొంటున్నాయి. అలా కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

కోరుట్ల సాయి ఆలయ సమాచారం



నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20
అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

సెప్టెంబర్ 1న సామూహిక సెలువు దినంగా పాటించాలి

● తెలంగాణ సీపీఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్

జగిత్యాల అర్బన్ : సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు దినంగా పాటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు తెలంగాణ సీపీఎస్ అసోషియేష్ జిల్లా అధ్యక్షులు గంగాధరి మహేష్ పిలుపునిచ్చారు. ఉద్యోగులు వారి వారి డీడీఓలకు, ఉపాధ్యాయులు హెచ్‌ఎంలకు, హెచ్‌ఎంలు ఎంఈఓలకు సెలవుపత్రాలను సమర్పించాలి. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగి కుటుంబానికి ఎలాంటి భద్రత లేకుండాపోయింది. సర్వీసులో ఉండి మరణించిన సీపీఎస్ ఉద్యోగి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక భరోసా లేకుండా ఉంది. సీపీఎస్ విధానం వల్ల వచ్చే పెన్షన్ అసరా పెన్షన్ కంటే తక్కువగా ఉంది. పనికిరాని ఈ సీపీఎస్‌ను రద్దు చేయాలని రాష్ట్రంలోని 1,20,571 మంది సీపీఎస్ ఉద్యోగులు కోరుతున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా కేంద్రాల్లో జరిగే ఈ ధర్మదీక్షను విజయవంతం చేయాలి.



ఉద్యోగి వాయిస్

టీఆర్ఎస్‌కు కర్రుకాల్చి వాత పెడతారు

● యువరాజు కేటీఆర్ ఆకృత్యాలను ఎండగట్టండి: రఘునందన్‌రావు


మాట్లాడుతున్న రఘునందన్‌రావు

ఎల్లారెడ్డిపేట: అధికార దర్పంతో విర్రవీగుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టేరోజులు దగ్గరలోనే ఉన్నాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు అన్నారు. పది రోజులుగా గొల్లపల్లి దళితులు ఎల్లారెడ్డిపేటలో చేపడుతున్న దీక్ష శిబిరాన్ని బుధవారం బీజేపీ నేతలతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు దళితుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని సీఎం కుర్చీలో కూర్చున్నప్పటి నుంచి దళితులకు అన్యాయమే జరుగుతోందన్నారు. సిరిసిల్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కేటీఆర్ కూడా అదే బాటలో పయనిస్తూ దళితులను అరిగోస పెడుతున్నారని ఈ ఉసురు ఊరికే పోదన్నారు. మొన్నటి నేరెళ్ల ఘటనను మరిపోకముందే గొల్లపల్లి దళితుల భూములను బలవంతంగా లాక్కొని డబుల్ బెడ్‌రూంలు నిర్మించడం కోసం శంకుస్థాపన చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. 1962 నుంచి ఆ భూములను దళితులు అనుభవిస్తుంటే అది ప్రభుత్వ భూమని బోర్డులు పెట్టి వారి పొట్ట కొట్టడం అన్యాయమన్నారు. కేటీఆర్‌కు నైతికత ఉంటే దీక్ష శిబిరానికి వచ్చి దళితుల వెతలు తీర్చాలని డిమాండ్ చేశారు. దళితులకు న్యాయం జరిగేంత వరకు బీజేపీ ఉద్యమిస్తుందన్నారు. జిల్లా సాధన సమితి కన్వీనర్ న్యాయవాది ఆవునూరి రమాకాంత్‌రావు నాయకులు బండారి బాల్‌రెడ్డి, బుగ్గారెడ్డి, కానపురం లక్ష్మణ్, నేవూరి దేవేందర్‌రెడ్డి, జగన్, శ్రీశైలం, గణేశ్, తిరుపతిరెడ్డి, సత్యంరెడ్డి, మహేందర్‌గౌడ్, లచ్చయ్యగౌడ్, బొల్లి లింగం, భగవంతం పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెట్టాలి..

● చిటికెన వేలంత పార్టీ టీఆర్ఎస్ ● సెప్టెంబర్ 4న సిరిసిల్ల సభకు వస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ● బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న రఘునందన్‌రావు

సిరిసిల్ల టౌన్ : ప్రపంచంలో ఏ చిన్న దేశమైనా స్వాతంత్ర్యం వచ్చిన రోజున జాతీయ దినోత్సవం, జెండా పండుగను జరుపుకుంటుందని, సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ఎందుకు జరపడంలేదో టీఆర్ఏస్ ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెట్టాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణం అంకారపు నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో బీజేపీ జిల్లా ముఖ్యనాయకులు కార్యకర్తల సమావేశం జరిగింది. రఘునందన్‌రావు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ఎందుకు జరపలేకపోతుందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెట్టాలని బీజేపీ ప్రయత్నమని మీరు మేము సమిధలుగా మారాలని అన్నారు. టీఆర్ఏస్ ప్రభుత్వం ఎవరికి బయపడి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంలేదో బీజేపీ కార్యకర్తలు ఊరు ఊరున ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు కేసీఆర్, వినోద్‌కుమార్, కేటీఆర్, హరీష్‌రావు ఏం మాట్లాడారో సోషల్ మీడియాలో ఆ క్లిపింగ్‌లను పెట్టాలని ప్రజల ముందు దోషిలుగా నిలపాలని అన్నారు. గ్రామగ్రామాన బీజేపీ నాయకులు, కార్యకర్తలు కథనాయకులు కావాలని కేసీఆర్‌ను నిలదీయాలన్నారు. ఆంధ్రా పాలకులకు, తెలంగాణ ముఖ్యమంత్రికి తేడా లేకపోతే ఈ తెలంగాణతో లాభమా, నష్టామా ప్రజల్లో చర్చ పెట్టాలని అన్నారు. కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు 650 జిల్లాల్లో బీజేపీ పరిపాలిస్తుందని మన బలం ముందు టీఆర్ఏస్ పార్టీ చిటికెన వెలంత అని ఎద్దేవ చేశారు. నేరెళ్ల సంఘటన ఎల్లారెడ్డిపేట దీక్షలతో కేసీఆర్ పునాదులు కదులుతున్నాయని అన్నారు. సెప్టెంబర్ 1 నుండి 7 వరకు బీజేపీ ఆధ్వర్యంలో బస్సు యాత్ర సాగుతుందని సెప్టెంబర్ 4 రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో నిర్వహించనున్న సభకు ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ పాల్గొంటున్నారని అన్నారు. సెప్టెంబర్ 4న సిరిసిల్లలో నిర్వహించే సభను విజయవంతం చేసి టీఆర్ఏస్ పతానానికి తొలిమెట్టు కావాలని సిరిసిల్లలో బీజేపీ జెండా ఎగరాలని అన్నారు. గర్వంతో విర్రవిగిన చైనాను ఒక్క బూల్లెట్ పెలకుండా రాజనీతితో ప్రధానమంత్రి మోదీ పంపిచారని ప్రపంచమంతా బీజేపీ వైపే చూస్తుందని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శులు ఆడెపు రవీందర్, వేపుల మల్లికార్జున్, జిల్లా ఇంచార్జీ రాగుల రామ్‌నాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు భీమవరపు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు మట్ట వెంకటేశ్వర్‌రెడ్డి, మేర్గు హన్మాంతగౌడ్, కౌన్సిలర్ గడ్డం లత, బీజేపీ పట్టణాధ్యక్షులు గౌడ వాసు, నాయకులు బూర విష్ణువర్ధన్, యామ తిరుపతి, అన్నల్‌దాస్ వేణు,

శిక్షపడే వరకు రెస్టారెంట్ తెరవొద్దు..

● మహిళ సంఘాలతో బాధిత కుటుంబీకుల ఆందోళన


సిరిసిల్లలోని రెస్టారెంట్‌లో ఆందోళన చేస్తున్న మహిళలు

సిరిసిల్ల రూరల్ : కుటుంబ కలహాలతో జరిగిన హత్యలో నిందితులకు శిక్ష పడే వరకు రెస్టారెంట్‌ను తెరవవద్దంటూ బుధవారం సాయంత్రం మహిళ సంఘాలతో కలిసి బాధిత కుటుంబీకులు సిరిసిల్లలో ఆందోళన చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న రెస్టారెంట్‌ను బంద్ చేయించారు. పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన షేక్‌గౌస్‌కు అదే ప్రాంతానికి చెందిన అమ్మాయితో వివాహం జరిగింది. ఇరు కుటుంబాల మధ్య ఆస్తి వివాదంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మే 5న ఇరు కుటుంబాలు దాడులు చేసుకొని ఒకరినొకరు కొట్టుకోవడంతో కేసులు నమోదు కాగా జైలుకు వెళ్లి ఇటీవలనే విడుదలై వచ్చారు. తమపై దాడిచేసిన కుటుంబంలోని ఒకరిని హత్యచేయాలని నిర్ణయించుకున్న గౌస్ సోదరులు షేక్‌తాజ్, షేక్ ఆసిఫ్‌లు తమ దగ్గర పనిచేసి మానేసిన దేవరాజ్, రాకేష్‌లతో ఆటో డ్రైవర్ షేక్‌నజీర్‌ను చంపేందుకు రూ 30 వేలకు అగ్రిమెంట్ చేసుకున్నారు.మద్యం తాగించి విషం కలిపిన చికెన్‌ను తినిపించి షేక్‌నజీర్‌ను హత్య చేశారు. ఈ కేసును ఛేదించిన పోలీసులు హత్యచేసిన ఇద్దరితో పాటు చేయించిన ముగ్గురిని అరెస్టు చేశారు. అయితే హత్య చేయించిన తాజ్‌కు చెందిన రెస్టారెంట్‌ను మూడు రోజుల నుండి తిరిగి తెరిచి కొనసాగిస్తుడటంతో ఆందోళనకు గురైన బాధిత కుటుంబాలు సోషల్ యాక్షన్ కమిటీ మహిళ సంఘాలతో కలిసి బుధవారం సాయంత్రం రెస్టారెంట్‌పై దాడులు చేసి షేటర్‌ను మూసి తాళాలు వేశారు. మాకు న్యాయం జరిగే వరకు రెస్టారెంట్‌ను తెరవ వద్దని తెరిస్తే ఆందోళన చేపడతామని తెలిపారు. ఇందులో సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు ఎం వసంత, దేవేంద్ర, లావణ్య, త్రీవేణిలతో పాటు షాహిదా తబుస్సుమ్, నజీయా తబుస్సుమ్, సాదిక్‌పాషా, సోహెల్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

నేరెళ్ల సింగిల్‌విండోకు అవార్డు

తంగళ్లపల్లి: వందశాతం రుణాల రికవరీ చేసినందుకు తంగళ్లపల్లి మండ లం నేరెళ్ల సింగిల్ విండో కేడీసీసీబీ బ్యాంకుకు అవార్డు దక్కింది. బుధవారం నిర్వహించిన కేడీసీసీబీ సర్వసభ్య సమా వేశం సందర్భంగా టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీం దర్‌రావు చేతుల మీదుగా సింగిల్‌విండో చైర్మన్ పబ్బతి విజయేందర్‌రెడ్డి అవార్డును అందుకున్నారు. సునీల్, ప్రవీణ్‌రావు, ఆంజన్న పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు

ఇల్లంతకుంట: మండల పరిషత్ కార్యాలయంలో బుధ వారం ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలానికి 56 యూనిట్లు మంజూరు కాగా 230మంది వివిధ గ్రామాలకు చెందిన యువకులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. త్వరలోనే ఎంపికైన వివరాలు అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడిసె అయిలయ్య, ఎంపీడీవో సంధ్యారాణి, ఏపీఎం వాణిశ్రీలతో పాటు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

ఆందోళనలు

- కోనేటి చెరువు మత్తడిని కొల్లగొట్టవద్దని నామాపూర్ గ్రామస్థులు ...
- హీరో సోలార్‌ప్లాంటు వద్దని చీకోడ్ గ్రామస్థులు...




నామాపూర్, చీకోడ్ సోలార్‌ప్లాంటులో గ్రామస్థుల ఆందోళన

ముస్తాబాద్: మండలంలోని నామాపూర్ గ్రామం లో గల కోనేటి చెరువు మత్తడిని జేసీబీ సాయంతో కొల్లగొడుతున్నారని గ్రామస్తులు, రైతులు బుధవారం ఆందోళన బాట పట్టారు. కోనేటి చెరువు పక్కనే స్థలం కొనుగోలు చేసిన గ్రామానికి చెంది వ్యక్తి మత్తడిని ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. చెరువు మత్తడిని కొల్లగొట్టి నీటిని ఇతర వైపులా నుంచి తరలించే కుట్రకు పాల్పడుతున్నారన్నారు. జేసీబీ సాయంతో స్థలాన్ని కబ్జా చేసే యత్నం చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వైపు చెరువులను బలోపేతం చేస్తుంటే స్థానిక అధికారుల నిర్లక్ష్యంతో చెరువులు ఆక్రమణకు గురవుతున్నా ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పిల్లి రాజు, గూడెం మల్లయ్య, గంగరాజు, పిల్లి మల్లయ్య, పిల్లి రాజయ్య, చీకోటి నర్సింలు, కిరణ్, లచ్చయ్య, నర్సింలు, గొడుగు రాగయ్య, బినమేని రాములు, పిల్లి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

● ఆలయ రహదారిని కబ్జాచేశారని మండిపాటు

ముస్తాబాద్ : మండలంలోని చీకోడ్ గ్రామంలో హీరో సోలార్ ప్లాంటు నిర్మాణంపై గ్రామస్థులు బుధ వారం ఆందోళనకు దిగారు. నిబంధనలకు విరుద్ధంగా సోలార్‌ప్లాంటును ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ప్లాంటును నిర్మిస్తున్నారన్నారు. పురాతన ఆలయమైన రేకుల మల్లికార్జున స్వామి ఆలయ రహదారిని కబ్జా చేశారని ఆరోపించారు. యథాతథంగా రోడ్డును వేయాలని గ్రామస్తులు, భక్తులు మండిపడ్డారు. గ్రామానికి చెందిన స్థలాన్ని వాడుకుంటున్న నేపథ్యంలో 50 శాతం ఉపాధిని గ్రామస్థులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంజనేయులు, గూడ దుర్గారెడ్డి, ఎల్లం, రమేశ్, పల్లె కనుకయ్య, గ్రామస్థులు రాములు, ఎల్లయ్య, శ్రీకాంత్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

ఇల్లంతకుంట : మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవం జరిగింది. ఈసందర్భంగా డీటీ మాజీద్ మాట్లాడుతూ భారతరాజ్యాంగం ప్రజలందరికి సమాన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. పౌరహక్కుల దినోత్సవానికి కేవలం రెవెన్యూశాఖ అధికారులు మాత్రమే హాజరుకావడం పట్ల దళితసంఘ నాయకుడు పసుల వెంకటి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాతిరెడ్డి మంజులకిషన్‌రెడ్డి, ఎంపీటీసీ బొప్ప నర్సయ్య, ఆర్ఐ భూపేష్‌రెడ్డి, వీఆర్వో పర్శరాం, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ మీసరగండ్ల అనిల్‌కుమార్, నాయకులు గొల్ల మల్లారెడ్డి, పాశం రాజేందర్‌రెడ్డి, పసుల వెంకటి, బొప్ప శ్రీనివాస్, కేశవులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మోహినికుంటలో...



సివిల్‌రైట్స్‌డే నిర్వహిస్తున్న అధికారులు

ముస్తాబాద్ : మండలంలోని మోహినికుంట గ్రామంలో ఆర్ఐ షరీఫ్ ఆధ్వర్యంలో సివిల్‌రైట్స్‌డేను బుధవారం నిర్వహించారు. సమస్యలు ఏమైనా ఉంటే దృష్టికి తీసుకురావాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజు, ఈవోపీఆర్‌డి, కార్యదర్శి గ్రామస్థులు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

మహాధర్నాలో ఉద్యోగులు భాగస్వాములు కావాలి

● సీపీఎస్ సంఘ జిల్లా అధ్యక్షుడు హరికృష్ణారెడ్డి



మాట్లాడుతున్న హరికృష్ణారెడ్డి

ఇల్లంతకుంట : సీపీఎస్ విధానాన్ని నిరసిస్తూ చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని సంఘ జిల్లా అధ్యక్షుడు అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పాటిస్తూ హైదరాబాద్‌లో చేపట్టిన మహాధర్నాకు జిల్లాలోని ఉద్యోగులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండలశాఖ అధ్యక్షుడు రుద్రోజు లక్ష్మన్, సంఘబాధ్యులు సునీల్, రాము, బాలత్రిపుర సుందరి, జ్యోతి, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

గంభీరావుపేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలను ఎంపీపీ కమ్మరి గంగసాయవ్వరాజారాం, జడ్పీటీసీ మల్లుగారి పద్మనర్సాగౌడ్‌లు బుధవారం ప్రారంభించారు. మండల స్థాయిలో జరిగే ఈ క్రీడల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారు. 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్రీడలను 3 రోజుల పాటు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాపగారి భూలక్ష్మి, ఎంఈవో బంతిలాల్, ఎంపీటీసీలు కమలాకర్, హమీద్, హెచ్‌ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, గంగారాం స్వప్న తదితరులు ఉన్నారు.

చెరుకు సుధాకర్ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల టౌన్ : తెలంగాణ ఇంటిపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు చెరుకు సుధాకర్ 56వ జన్మదిన వేడుకలను బుధవారం సిరిసిల్లలో తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు జింక రాజు, నాయకులు దావీద్, ప్రభాకర్, శ్యామ్, సాయి, ప్రశాంత్, ప్రభాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్లను లబ్ధిదారులందరికీ పంపిణీ చేయాలి

● సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యాంకర్ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ : ఇందిరమ్మ గృహాలను రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. దీనిని అనుసరించి లబ్ధిదారులైన పేదలకు ప్రభుత్వం రుణం మొత్తం మాఫీచేసి వారి వారి డాక్యుమెంట్లను పంపిణీ చేయాలని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యాంకర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం సిరిసిల్లలో సంక్షేమ సమితి ముఖ్యనాయకుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ రుణ మాఫీదారులకు డాక్యుమెంట్లు, పట్టా కాగితాలను ఇవ్వాల్సిన సెక్షన్ అధికారి సెలవులో ఉండటంతో రెండు నెలల నుంచి లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పందించి హౌసింగ్‌బోర్డు అధికారి కరీంనగర్ నుంచి వచ్చి డాక్యుమెంట్లను లబ్ధిదారులందరికి పంపిణీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో పౌరసంక్షేమ సమితి ఉపాధ్యక్షుడు మ్యాన చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వేముల చంద్రశేఖర్, కుసుమ గణేష్, గజభీంకార్ మల్లాజీ, సభ్యులు గొంతుల ప్రతాప్, బోగ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల సమ్మె

● సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు



దీక్షా శిబిరంలో సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్ల రూరల్ : కలెక్టరేట్ ఎదుట గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులు సమస్యలు పరిష్కారించాలంటూ చేపట్టిన నిరవధిక సమ్మెకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. మండలస్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సెర్ప్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరుకుంది. బుధవారం చేపట్టిన దీక్షా శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ లతో పాటు నాయకులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఈ సంస్థను ఏర్పాటు చేశారని అన్నారు. 12సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో జిల్లా వ్యాప్తంగా 29మంది ఉద్యోగులు, అటెండర్లు పనిచేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ అన్ని శాఖల ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి సెర్ప్ ఉద్యోగులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి సెర్ప్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి ఉద్యోగులకు నెలకు రూ. 18 వేల 500, అటెండర్లకు రూ 10,500 చొప్పున వేతనాలు ఇవ్వడంతో పాటు హెల్త్‌కార్డులు అందించి ఆరోగ్యబీమా, భద్రతలను వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్, కల్యాణి, లక్ష్మి సునీత, సంతోష, కవిత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

'సంప్రదాయబద్ధంగా వినాయక నిమజ్జనాన్ని నిర్వహించుకోవాలి'

● హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ

సిరిసిల్ల టౌన్ : సంప్రదాయబద్ధంగా వినాయక నిమజ్జనాన్ని నిర్వహించుకోవాలని, నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి మెర్గు సత్యనారాయణ అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణం తక్షశీల హైస్కూల్ ఆవరణలో హిందూ ఉత్సవ సమితి ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణాల్లోని వినాయక ప్రతిమలకు హిందూ ఉత్సవ సమితి పక్షాన స్వాగత కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రోడ్ల విస్తరణ జరుగుతున్న కారణంగా గాంధీచౌక్‌లోని మరోకచోట హిందూ ఉత్సవ సమితి వేదిక నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని పరిశీలించామని అన్నారు. వేదికపైన సాంస్కృతిక కార్యక్రమాల పదర్శన ఉంటుందని సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనే వారు సూర్యాష్ రేడియంట్ స్కూల్లో పేర్లను నమోదు చేయించాలని సూచించారు. ఉత్సవ సమితి ప్రచార కార్యదర్శి గాజుల వేణు మాట్లాడుతూ సెప్టెంబర్ 5న వినాయక నిమజ్జనాన్ని ముగించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో హిందూ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు మండల సత్యం, నాగుల సంతోష్‌గౌడ్, రాపెల్లి లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్, బైరగోని వెంకన్న, సాంస్కృతిక కార్యదర్శి రాజభానుప్రకాశ్‌రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్, నవీన్, శ్రీనివాస్, పోశెట్టి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్, సత్యనారాయణలు

'అంటరానితనాన్ని రూపుమాపాలి'

వేములవాడ టౌన్ : గ్రామాల్లో వున్న అంటరాని తనాన్ని రూపుమాపాలని వేములవాడ ఎంపీపీ రంగు వెంకటేశ్ అన్నారు. మండలంలోని అచ్చన్నపెల్లి గ్రామంలో బుధవారం రేవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్షకు ఎవరు పాల్పడరాదని అన్నారు. కులం పేరుతో ఒకరినొకరు దూషించుకోకుండా ప్రతి ఒక్కరు సోదరభావంను కలిగి వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానే కొమురయ్య, ఎంపీటీసీల కన్వీనర్ గోస్కుల రవి, తహసీల్దార్ మునీందర్, వీఆర్వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గణపయ్యకు భక్తులకు అన్నదానం


అన్నదానం చేస్తున్న ప్రతాప రామకృష్ణ

వేములవాడ : గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేములవాడలో పలు చోట్ల గణేశ్ భక్తులకు అన్నదానం నిర్వహించారు. తెలంగాణ చౌక్‌లోని టీఆర్ఎస్ వారి గణేశ్ మండపం, సెస్ కార్యాలయం వద్ద ఈగల్ యూత్ గణపతి, పాత ఆంధ్రాబ్యాంకు కూడలిలోని బీజేపీ వారి గణపతి, గాంధీనగర్ యూత్ గణపతితో పాటు పలు చోట్ల భక్తులకు అన్నదానం చేశారు. నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ లక్ష్మీరాజం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి తదితరులు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

గణేష్ మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు


తిప్పాపూర్‌లో అన్నదానం

వేములవాడ టౌన్ : వేములవాడ మండలం తిప్పాపూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన గణేష్ మంటపం వద్ద యంగ్ టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెక్కపెల్లి, నాంపెల్లితో పాటు గ్రామాల్లో నిర్వాహకులు, భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో నాగుల విష్ణు ప్రసాద్, జగన్నాథం శ్రీనివాస్, ఎల్లే శ్రీనివాస్, సాయి, గణేష్, నవీన్, ప్రవీణ్, సన్నీ, మధు, పవన్, సాయిరాం, వంశీ, వెంకటేశ్, రవి, రాజు, శంకరయ్య ఉన్నారు.

విద్యుత్ స్తంభాల క్రమబద్ధీకరణ

వేములవాడ : వేములవాడ పట్టణంలోని సుభాష్‌నగర్‌లో విద్యుత్ స్తంభాలను క్రమబద్ధీకరించారు. విద్యుత్ స్తంభాల ఎత్తు పెంచడంతో పాటు ఒకే వైపునకు మార్చాలని స్థానికులు కోరారు. ఒకే వైపుకు మార్చే పనులను సెస్ సిబ్బంది చేపట్టారు. పట్టణ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, ఏఈ రాజేందర్‌రెడ్డి పనులు పరిశీలించారు.

'మాజీ సర్పంచుల డిమాండ్లను పరిష్కరించాలి'

బోయినపల్లి : మాజీ సర్పంచుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొడ్డు దేవయ్య అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ లీలారాణికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఏమి రెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచులు సంబ బుచ్చమ్మ, వెంకటాచారి, కొంతకొండ తిరుపతి, ఏనుగుల భీరయ్య, చాడ మల్లారెడ్డి, ఎర్ర దుర్గయ్య తదితరులు ఉన్నారు.

ఉత్తమ సహకార సంఘానికి 'కోరెం' సొసైటీ ఎంపిక


తీపిరెడ్డి కిషన్‌రెడ్డికి సన్మానం

బోయినపల్లి : మండలంలోని కోరెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉత్తమ సొసైటీగా ఎంపికైంది. వంద శాతం రుణాలు వసూల్లో జిల్లాలో రెండు సొసైటీలు ఎంపిక కాగా అందులో కోరెం సొసైటీ కూడా స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా కరీంనగర్ కేడీసీసీబీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ తీపిరెడ్డి కిషన్‌రెడ్డికి టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సన్మానం చేసి ప్రశంస పత్రంతో సొసైటీకి 50 వేల నగదు బహుమానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

రూసో కళాశాలలో అలరించిన ఆటాపాట..


నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

బోయినపల్లి: మండలంలోని రూసో కళాశాలలో బీఈడీ విద్యార్థులు చేసిన నృత్యాలు అలరింపజేశాయి. బుధవారం బీఈడీ సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పి దేవేందర్‌రావు మాట్లాడుతూ విద్యను అభ్యసించి వెళ్తున్న ఛాత్రోపాధ్యాయులు దేశానికి విద్యావంతులను తయారుచేయడంలో కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవేందర్, అధ్యాపక బృందం రాజ్‌కుమార్, వెంకటేశం, వెంకటరాజం, బాలయ్య, సత్యం, నవీన్‌రావు, రజనీకాంత్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచుల కోసమే బతుకమ్మ తెప్పల నిర్మాణం

● రెండు గ్రామాల్లో రూ. 4 లక్షల జడ్పీనిధులు మంజూరు ● వేములవాడ ఎంపీపీ రంగు వెంకటేశ్‌గౌడ్


వెంకట్రావ్‌పల్లిలో బతుకమ్మ తెప్పకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ

వేములవాడ టౌన్ : బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు ఆడపడుచులు ఇబ్బందులను ఎదుర్కోవద్దనే గ్రామ గ్రామాన బతుకమ్మ తెప్పలు నిర్మించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ దృఢ సంకల్పమని ఎంపీపీ రంగు వెంకటేశ్ అన్నారు. మండలంలోని వెంకట్రావ్‌పల్లి, అచ్చన్నపల్లి గ్రామాల్లో బుధవారం బతుకమ్మ తెప్పల నిర్మాణానికి సెస్ రూరల్ డైరెక్టర్ జడల శ్రీనివాస్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ ఆడబిడ్డ కరీంనగర్ జడ్పీచైర్‌పర్సన్ తుల ఉమ జడ్పీ నిధుల నుండి రూ. 4 లక్షలు మంజూర్ చేయడం అభినందనీయం అన్నారు. వెంకటాంపల్లి గ్రామపంచాయతీ పనులు అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ దృష్టికి తీసుకెళ్తే స్పందించి వారి నిధుల నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేశారన్నారు. వచ్చే బతుకమ్మ పండుగలోపు ఆడపడుచులు బతుకమ్మ తెప్పల్లోనే బతుకమ్మలను నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోవు రోజుల్లో ప్రజలకు సాగు నీరు, తాగు నీరు, గ్రామాల్లో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవ చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. సెస్ రూరల్ డైరెక్టర్ జడల శ్రీనివాస్ మాట్లాడుతూ వెంకటాంపల్లిలో ప్రజలకు మంచినీటి కొరత ఉందని ఎమ్మెల్యే రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లగానే వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారన్నారు. విద్యార్థులు, గ్రామస్తులు వేములవాడకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పించారన్నారు. వెంకటాంపల్లి గ్రామానికి సెస్ వళ్ల ఎలాంటి సమస్యలు వున్నా తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దానే కొమురయ్య, బండ శ్రీనివాస్, ఎంపీటీసీల కన్వీనర్ గోస్కుల రవి, నాయకులు సలీం, దొంతుల లక్ష్మీరాజం, దానే తిరుపతి, మంద రాజేందర్ ఆయా గ్రామాల ప్రజలు తదితరులు వున్నారు.

మొక్కల పెంపకంతోనే మానవాళి మనుగడ

● హరితహారంలో నాటిన రెండు వందల మొక్కలు ● హాజరైన రూరల్ సీఐ, సెస్ డైరెక్టర్


మొక్కలను అందజేస్తున్న రూరల్ సీఐ, సెస్ డైరెక్టర్

వేములవాడ టౌన్ : మొక్కల పెంపకంతోనే మానవాళి మనుగడ సాధ్యపడుతుందని వేములవాడ రూరల్ సీఐ మాధవి అన్నారు. వేములవాడ మండలం బొల్లారం గ్రామంలో బుధవారం రోడ్డుకు ఇరువైపుల సీఐ మాధవి, సెస్ రూరల్ డైరెక్టర్ జడల శ్రీనివాస్ కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం ఎంతో మహోన్నతమైనది అని అన్నారు. ప్రజలు, అధికారులు, విద్యార్థులు, యువకులు ప్రతి ఒక్కరు హరిహారంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మొక్కల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. హరితహారంలో నాటిన మొక్కలు భావితరాలకు ఎంతో బాసటగా నిలుస్తాయని పేర్కొన్నారు. మొక్కలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎరుమల్ల మల్లేశం, ఎంపీటీసీ కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

'కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి..'


పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీటీఎఫ్ నాయకులు

వేములవాడ టౌన్ : సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 1న నిర్వహించే కలెక్టర్ ముట్టడిని విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూర సదానందం అన్నారు. వేములవాడ మండలం కొనాయపల్లి ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దాకోండ విజయ్, నేరెళ్ల బాబు, నరేందర్, ప్రవీణ్‌కుమార్, లచ్చిరెడ్డి, రాజేశం, దశరథం, ప్రేమ్‌సాగర్, శ్రీనివాసమ్మ, సూచరిత, దేవి, రజిత పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

● జడ్పీటీసీ గుడిసె శ్రీకాంత్


అన్నదానం చేస్తున్న జడ్పీటీసీ గుడిసె శ్రీకాంత్

వేములవాడ టౌన్ : శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని వేములవాడ జడ్పీటీసీ గుడిసె శ్రీకాంత్ అన్నారు. మండలంలోని ఎదురుగట్ల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గుడిసె శ్రీకాంత్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సెస్ డైరెక్టర్ జడల శ్రీనివాస్, ఎంపీటీసీల కన్వీనర్ గోస్కుల రవి, సర్పంచ్ సోయినేని లహరి కరుణాకర్, ఎగుర్ల కొమురయ్య, శంకర్, దనుంజయ్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల సాధనకు ఐక్యంగా పోరాడాలి'


మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి రాజమల్లు

వేములవాడ : సమస్యల సాధనకు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ (సీఐటీయు అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి జనగాం రాజమల్లు అన్నారు. వేములవాడ నగర పంచాయతీ కార్మికుల సమావేశం బుధవారం పాత నగరపంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రాజమల్లు మాట్లాడారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

వేములవాడ శాఖ అధ్యక్షుడిగా శ్రీనివాస్

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ వేములవాడ శాఖ అధ్యక్షుడుగా బొడ్డు శ్రీనివాస్‌ను నియమించారు. బుధవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు గుర్రం అశోక్ వెల్లడించారు. ఉపాధ్యక్షులుగా తెడ్డు శేఖర్, వావిలాల లక్ష్మీ, సాయిని ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పందుల మల్లేశం, సహాయ కార్యదర్శిగా బండి ప్రశాంత్, కోశాధికారిగా బండ లచ్చయ్యలను ఎన్నుకున్నామన్నారు.

'స్కూల్‌లో వసూలు చేసిన డబ్బుల లెక్కలు చెప్పాలి'

వేములవాడ టౌన్ : మండలంలోని అనుపురం పాఠశాలలో విద్యార్థుల నుంచి వసూలు చేసిన డబ్బుల లెక్కలు చెప్పాలని గ్రామస్తులు విద్యాకమిటీ చైర్మేన్‌ను నిలదీశారు. పాఠశాలలో విద్యార్థుల నుంచి ఒక్కరి నుంచి రూ. 5 వేల నుంచి రూ. 9 వేల వరకు డబ్బులు వసూలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్థుల తీర్మానంతోనే విద్యార్థుల నుంచి రూ. 16 లక్షలు వసూలు చేశారని మళ్లీ విద్యార్థులను డబ్బులు ఇవ్వమని వేదిస్తున్నారన్నారు. సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్కసారి కూడా విద్యాకమిటీ సమావేశం ఎందుకు నిర్వహించలేదో చెప్పాలన్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న ఎంపీ,ఎమ్మెల్యే

ఇల్లంతకుంట: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొంటారని ఎంపీపీ అయిలయ్య, టీఆర్ఎస్ అధ్యక్షుడు గొడుగు తిరుపతిలు తెలిపారు. మండలకేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు గుండ ముత్తయ్య, చల్ల నారాయణ, యాస తిరుపతి, గుండ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైన గుంతలు పూడ్చివేత

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

ఇల్లంతకుంట : మండలంలోని వంతడుపుల, గాలిపెల్లి గ్రామాల మధ్య గల రోడ్డుపైన ఉన్న గుంతలను సర్పంచ్ కట్ట వెంకటరెడ్డి బుధవారం పూడ్చివేయించారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో బుధవారం ప్రచురితమైన రోడ్డును బాగుచేయించండి అనే కథానానికి స్పందించి ట్రాక్టర్ ద్వారా లెవల్ చేయించి గుంతలలో మొరం పోయించారు. రోడ్డు బాగుకావడం పట్ల గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ఉద్యాన మహోత్సవానికి వెళ్ళిన రైతులు

ఇల్లంతకుంట : హైదరాబాద్‌లో జరిగిన ఉద్యాన మహోత్సవానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు బుధవారం వెళ్ళారు. ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దొంతి మల్లయ్య, ఉపసర్పంచ్ చిలువేరు సంతోష్‌రెడ్డి, రైతులు ఆరె కొమురయ్య, ఏనుగుల జనార్ధన్, మంతెన వెంకటేష్, తిరుపతిరెడ్డి, పర్శరాం తదితరులు ఉన్నారు.

'తాడూరు రోడ్డును మార్చాలి'

తంగళ్లపల్లి: మండలంలోని తాడురు రోడ్డును పంచాయతీ రాజ్ శాఖ నుంచి రోడ్లు భవనాల శాఖకు మార్చలాని గ్రామ పంచాయతీ తీర్మాణం చేసి మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం సమర్పించినట్లు సర్పంచ్ గుర్రం వెంకటలక్ష్మిరాజలింగంలు తెలిపారు.

ట్రాన్స్‌పార్మర్ పనులు ప్రారంభం

గంభీరావుపేట: మండల కేంద్రంలోని పెద్ద కాలువ సమీపాన వ్యవసాయ కనెక్షన్‌లకు గాను లోవోల్టేజీ సమస్య నివారణకై లక్షా 80 వేలతో నూతన ట్రాన్స్‌పార్మర్ నిర్మాణం పనులకై సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్‌యాదవ్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ రవీందర్, రైతులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో 4న వేలం

సిరిసిల్ల రూరల్ : శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సామాగ్రి వేలం పాట ఈనెల 4న ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో పాత టైప్ మిషన్లు, స్టైవెల్, చేర్లకు వేలంపాట నిర్వహిస్తామని, ఆసక్తి గల వారు 4వ తేదీన మధ్యాహ్నం 1గంటలలోపు రూ. 100 చెల్లించి ప్రిన్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు ఫారం తీసుకొని మధ్యాహ్నం 3గంటలకు జరిగే వేలం పాటలో పాల్గొనాలని ప్రిన్సిపల్ కోరారు.

'దోమల నివారణ చర్యలు చేపట్టాలి'

సిరిసిల్ల రూరల్ : దోమలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని అలాగే గురుకుల పాఠశాలలో నివారణ చర్యలను పాటించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. సిరిసిల్ల మైనార్టీ గురుకుల పాఠశాలను బుధవారం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది పర్యటించి పరిసరాలను పరిశీలించి దోమల నివారణ కోసం మందులను స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామాస్వామి, ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, హెచ్‌ఈవో లింగం, హెల్త్ సూపర్‌వైజర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక, ఆర్థిక ముఖచిత్రం విడుదల

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : తెలంగాణ ప్రణాళిక శాఖ నిన్నటి నేపథ్యం రేపటి సంకల్పం పేరతో తెలుగులో సామాజిక, ఆర్థిక ముఖచిత్రం పుస్తకాన్ని జిల్లాలో బుధవారం విడుదల చేశారు.

నేడు ప్రైవేటు ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

సిరిసిల్ల రూరల్ : జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ప్రైవేటు ఉద్యోగాలపై గురువారం సిరిసిల్లలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ఎం మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రైవేటు సంస్థల్లో పనిచేసేందుకు ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని, ఇందులో ప్రోడ్రషన్ కెమిస్టీలో బీఎస్సీ, ఎమ్మెస్సీ, ఎంఫార్మసీ, బీఫార్మసీ చదివిన వారు అర్హులు 50ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఎలాక్ట్రానిక్స్‌లో 10, సెక్యూరిటీగార్డులో 20పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటికి అర్హులైన వారు పట్టణంలోని శివనగర్‌లోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు సర్టిఫికేట్లతో హాజరుకావాలని మల్లయ్య కోరారు.

బతుకమ్మ చీరలు డంప్‌కు గోదాం పరిశీలన

తంగళ్లపల్లి: బతుకమ్మ చీరల పంపిణీకి ప్రభుత్వం సిద్ధం కాగా జిల్లాకు సుమారు రెండు లక్షల చీరలు రానున్న నేపథ్యంలో వాటిని డంప్ చేయడానికి అధికారులు గోదాంలను పరిశీలించారు. దీంట్లో భాగంగా తంగళ్లపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కులో వస్త్ర పరిశ్రమలకు చెందిన గోదాలంను డీఆర్‌డీవో రవీందర్ పరిశీలించారు. ఆయన వెంట అడిషనల్ డీఆర్‌డీవో మదన్‌మోహన్, డీపీఎం సుధారాణి, ఏపీఎం పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పని చేయని అధికారులను సరెండర్ చేయాలి

● మంత్రి చెప్పిన పనులు ముందుకు సాగకుంటే ఎలా ? ● ఎల్లారెడ్డిపేట మండల సభలో సభ్యుల ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ ఆగయ్య, ప్లకార్డుతో ఎంపీటీసీ బాల్‌రాజ్ నిరసన

ఎల్లారెడ్డిపేట: అధికారులు సక్రమంగా పని చేయకపోవడం వల్లనే ప్రజాప్రతినిధులు బదనాం కావల్సివస్తోందని, పని చేయని అధికారులను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని ఎల్లారెడ్డిపేట సభలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సుజాత అధ్యక్షతన జరగగా సభ్యులు అధికార యంత్రాంగంపై మండిపడ్డారు. ఐటీ మంత్రి కేటీఆర్ అధికారులను మందలిస్తూ పనులు సత్వరం చేయించాలని నెలరోజుల క్రితం పీఆర్ అధికారులను ఆదేశించినా ఇప్పటికీ ఎల్లారెడ్డిపేట బైపాస్ రోడ్డు పనులు ఎందుకు జరగడంలేదని అన్నారు. ఎంపీటీసీ ఒగ్గు బాల్‌రాజ్ మండిపడుతు ప్లకార్డుతో నిరసన వ్యక్తం చేశాడు. మిషన్ భగీరథ పనులు గ్రామాల్లో జరుగుతుండగా ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వడంలేదని దీని మూలంగా పనుల ప్రగతి లోపభూయిష్ఠంగా మారుతోందని సభ్యులు విమర్శించారు. పనిచేయని కాంట్రాక్టులను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి ఇతరులకు పనులను కేటాయించాలని కోరారు. గొర్రెల కొనుగోలు కోసం వెళ్తే కడప, నెల్లూరులో ఎవ్వరు పట్టించుకోవడం లేదని, తీసుకువచ్చినా గొర్రెలు ఆనారోగ్యంతో చనిపోతున్నాయి సభలో తెలిపారు. అంగణివాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే కోడిగుడ్లు నాసిరకంగా ఉంటున్నాయని, వాటిని తింటున్నా గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ఎంపీటీసీ లత పేర్కొన్నారు. ఇప్పటికీ ఎన్నో సభల్లో చెప్పినా డీఈ స్థాయి అధికారులు సమావేశాలకు ఎందుకు గైర్హాజరు అవుతున్నారుని దీని మూలంగా ప్రధాన సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోతున్నాయని సభ్యులు ఆగ్రహించారు. వ్యవసాయనికి 24 గంటలు కాకుండా 12 గంటల విద్యుత్ సరఫరా చేయాలని తీర్మానించారు. ఎంపీపీ సుజాత, జడ్పీటీసీ తోట ఆగయ్యలు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే మండలం అభివృద్ధి చేందుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు బాల్‌రాజ్ నర్స గౌడ్, దేవెందర్ యాదవ్, పర్శరాంరెడ్డి, భీమేశ్, వసంత్, పెంటయ్య, మణెమ్మ, ఎంపిడివో చిరంజీవి, తహాశీల్దార్ మధుసుదన్‌రెడ్డి, డీఈ సుమలత, వీర్నపల్లి తహసీల్దార్ రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

'కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి'

సిరిసిల్ల టౌన్ : కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రద్దు చేయాలని టీటీజేఏసీ నాయకులు అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణం శివనగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో టీటీజేఏసీ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. కాంట్రిబ్యూటరి పెన్షన్ రద్దుపై సెప్టెంబర్ 1న నిర్వహించనున్న నిరసనలపై చర్చించారు. ఈ సందర్భంగా టీటీజేఏసీ నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేయాలని అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం టీటీజేఏసీ నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

సన్నాహక సమావేశం...

సెప్టెంబర్ 1వ తేదీన చీకటిదినంగా పరిగణిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సామూహిక సెలవులతో నిర్వహించనున్న కలెక్టరేట్ నుంచి ధర్నా కార్యక్రమంపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, టీసీపీఎఈఏ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్, బీటీఎఫ్, పీటీఏ, టీఎస్‌పీఎఈఏ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పర్యవేక్షణ



పనులను పర్యవేక్షిస్తున్న పావని

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని, అటవీశాఖ వోఎస్‌డీ కృష్ణ, మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, డీఎఫ్‌వో శ్రీనివాస్‌లు పర్యవేక్షించారు. బుధవారం సిరిసిల్లలో కొత్తచెర్వు, మినీట్యాంక్ బండ్‌లను పరిశీలించిన అనంతరం వెంకట్రావునగర్, విద్యానగర్‌లో పార్క్‌ల పనులను చూశారు. జిల్లెల వద్ద చిల్డ్రన్స్ పార్క్ కోసం స్థలాన్ని పరిశీలించారు. చైర్‌పర్సన్ పావని పట్టణంలోని మురికికాలువలు ఇతర పనులను పరిశీలించారు.

కలెక్టర్‌కు మగ్గం మీద నేసిన కలాం చిత్రం బహూకరణ



కలెక్టర్ కృష్ణభాస్కర్‌కు చిత్ర పటాన్ని అందిస్తున్న శ్రీనివాస్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: సిరిసిల్లకు చెందిన నేత కళాకారుడు కురపాటి శ్రీనివాస్ మగ్గంపై నేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటాన్ని బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కృష్ణభాస్కర్ అందించారు. శ్రీనివాస్ కళను చూసి అభినందించారు. అబ్దుల్ కలాం చిత్రాన్ని నూలు పోగులతో తీర్చిదిద్దడం అద్భుతంగా ఉందని కొనియాడారు. ఆయనతో పాటు ఉపాధ్యాయులు రాచర్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

పనులు నిలిపి వేయాలని మొర

తంగళ్లపల్లి: మండలంలోని చిన్నలింగపూర్ గ్రామ శివారులోని సెల్ టవర్ పనులను నిలిపి వేయాలని రాజయ్య, ఎల్లయ్య, ఆంజయ్య తదితరులు ఎంపీడీవోకు మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఇండ్ల దగ్గరలో సెల్ టవర్‌ను ఏర్పాటుకు ప్రయత్నిస్తే గతంలోనే అనుమతి ఇవ్వద్దని వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.

దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల మండలం ముష్టిపెల్లి రాజీవ్‌నగర్ శివారులో మంగళవారం రాత్రి గుడూరు జానీపై దాడి చేసిన ఇద్దరిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. గుడూరి జానీ ఇంటికి వెళ్తుండగా పాత పగలను దృష్టిలో పెట్టుకొని శంకర్, స్వామి అనే వ్యక్తులు అడ్డుకొని దాడిచేసి కొట్టారన్న బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు

లంచం లేనిదే ఏ పని జరగడం లేదు...

● కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అంజిరెడ్డి

ఎల్లారెడ్డిపేట: ఎన్నికల సమయంలో ప్రజలు నోటుకు ఓటును అమ్ముకోకూడదని, అలా జరుగుందిగనుకనే ప్రస్తుతం లంచం లేనిదే ప్రభుత్వ కార్యలయాలలో పని జరగడం లేదని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు అంజిరెడ్డి అన్నారు. బుధవారం రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో కిసాన్ సంఘ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంఘ్‌లో పనిచేసేవారు మద్యం మానుకోవాలని అన్నారు. సబ్సిడీ ట్రాక్టర్ల పేరిట కేవలం టీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చిందని ఆరోపించారు. ప్రతి గ్రామంలో కిసాన్ సంఘ్ ఏర్పాటు చేసి రైతు సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ రాష్ట్ర నాయకులు రాము, నిమ్మ నారాయణరెడ్డి, మార్పు రాజిరెడ్డి, బండారి బాల్ రెడ్డి, మిరియాల్‌కర్ శ్రీనివాస్, దేవెందర్‌రెడ్డి, పాతూరి మాధవ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీగా చిరంజీవులు

కరీంనగర్ టౌన్: శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్‌గా టి.చిరంజీవులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ మెట్రో పాలిటిన్ డెవలప్‌మెంట్ అథార్టీ కమిషనర్‌గా కొనసాగుతున్న చిరంజీవులును ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్‌గా ప్రభుత్వం నియమించడంతో ఆయన బుధవారం యూనివర్శిటీలో రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి నుంచి బాధ్యతలను స్వీకరించారు. అయితే మూడేళ్ళుగా ఇన్‌చార్జీ పాలన కొనసాగుతుండటంతో విద్యావేత్తలు, విద్యాభిమానులు, విద్యార్థులు పూర్తిస్థాయి వీసీని నియమించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మళ్ళీ ఇన్‌చార్జీ వీసీగా నియమించడంపై విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి వీసీ లేకపోవడంతో శాతవాహన యూనివర్సిటీలో అభివృద్ధి కుంటుపడుతుందని, కొత్త కోర్సుల ఏర్పాటు, ఖాళీల భర్తీ, ఇతర సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇన్‌చార్జీ వీసీగా బాధ్యతలను స్వీకరించిన చిరంజీవులను యూనివర్సిటీ రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి, ఇతర అధ్యాపకులు,ఉద్యోగులు కలిసి అభినందనలు తెలిపారు.

ఎరుకల యువకులు అన్నిరంగాల్లో ముందుకు సాగాలి

● ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్

● జిల్లా స్థాయి ఎరుకల కబడ్డీ పోటీలు ప్రారంభం

కరీంనగర్ స్పోర్ట్స్: ఎరుకల యువకులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ ఎరుకల విద్యార్థి, యువజన సంఘం కరీంనగర్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి ఎరుకల యువకుల కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల గిరిజనుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి, అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు. అనంతరం కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఇల్లంకుంత జడ్పీటీసీ సిద్ధం వేణు,రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి, ఉపాధ్యక్షుడు తిరుపతి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సార్ల అంజనీ ప్రసాద్, రెవెల్లి అనిల్, కెమసారం అనిల్, బిజిలి జంపి, రవి, తిరుపతి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.



పోటీల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల



కబడ్డీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

టీచర్లు మందలించారని.. పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం:మండలంలోని కోజన్‌కొత్తూర్ గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని మనస్థాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... కోజన్ కొత్తూర్ గ్రామానికి చెందిన తోట సాత్విక(14) అలియాస్ సోని అనువిద్యార్థిని ఇబ్రహీంపట్నంలోని జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. బుధవారం పాఠశాలకు వెళ్లిన సాత్వికను ఓ ప్రేమ వ్యవహారంపై సంబంధించి ముగ్గురు ఉపాధ్యాయులు ప్రశ్నించి మందలించినట్లు సమాచారం. దీంతో మనస్థాపం చెందిన సాత్విక సాయంత్రం ఇంటికి వచ్చి ఇంట్లోని దూలానికి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. ఎస్‌ఐ రామ్ నాయక్ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలన జరిపారు. కాగా సాత్విక ఆత్మహత్యకు గల పూర్తి కారణాలపై పోలీ సులు ఆరా తీస్తున్నారు.



రోధిస్తున్న కుటుంబ సభ్యులు (ఇన్‌సెట్లో మృతి చెందిన సాత్విక)

వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ దాడి

● ఇద్దరు విటులు, నిర్వాహకురాలి అరెస్టు

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌లో గల ఒక ఇంట్లో వ్యభిచారం నడిపిస్తున్నారనే సమాచారం మేరకు కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం దాడి చేసి ఇక నిర్వాహకురాలిని, ఒక యువతి, ఇద్దరు విటులనుఅదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌లో కాళిదాసు అనసూర్య యువతులను తీసుకొచ్చి వ్యభిచారం నడిపిస్తున్నారన్నసమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ బృందం దాడి చేసింది. ఈ దాడిలో వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తికి చెందిన ఒక యువతితోపాటు ఎల్ఎండీ కాలనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎండీ నవీద్‌ఖాన్, కరీంనగర్‌లోని శేషమహల్‌కు చెందిన ఇమ్రాన్‌ఖాన్ అనే ఇద్దరు విటులు పట్టుబడ్డారు. ఈనలుగురిని కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పట్టుబడిన యువతికి కౌన్సెలింగ్ నిర్వహించి అనంతరం సధార్‌హోంకు తరలించారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్‌ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

చేయని నేరానికి దుబాయ్‌లో జైలు పాలు

● మూడేళ్లుగా జైలులోనే మగ్గుతున్న కన్నాపూర్‌వాసి

● క్షమాభిక్ష పెట్టాలంటూ కుటుంబ సభ్యుల వేడుకోలు

● దుబాయ్‌లో 803 మంది ఖైదీలకు క్షమాభిక్ష

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఉన్న ఊరిలో ఉపాధి తగ్గడం, కుటుంబ భారం పెరగడంతో స్థానికంగా ఆదాయ వనరులు పెంచుకునే అవకాశాలు లేక అప్పు చేసి దుబాయ్ వెళ్తే అక్కడ చేయని నేరానికి జైలులో పడ్డాడు. దాదాపు రెండేళ్లకు పైగా జైలు జీవితం గడుపుతున్నాడు. జగిత్యాల మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన మోటం నరేష్ ఆర్ఎంపీ వైద్యునిగా పనిచేస్తుంటారు. ఈయనకు భార్య లక్ష్మితో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఊరిలోనే ఆర్ఎంపీ వైద్యునిగా పని చేసుకునే ఆయనకు ఉపాధి తగ్గుతూ వచ్చింది. కూతురు, కుమారుడు పెరిగి పెద్దవారు అవుతుండటంతో వేరే పని చేసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. అదే సమయంలో ఆయన అనారోగ్యం బారిన పడ్డాడు. పలుచోట్ల చికిత్సలు చేయించుకోవడంతో కాస్త మెరుగుపడింది. దీంతో ఆయన అప్పు చేసి దుబాయ్ వెళ్లాడు. కొన్నాళ్లకు అక్కడ అనారోగ్యం బారిన పడ్డాడు. ఇంటికి ఫోన్ చేసి గతంలో వాడిన మందులు పంపాలంటూ సూచించాడు. దీంతో ఆయన భార్య లక్ష్మి దుబాయ్‌కు మందులు పంపింది. ఎప్పటిలాగే మందులు వేసుకుంటుండగా, అక్కడ రవి అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. తనకు కాళ్ల నొప్పులు ఉన్నాయని, గోలీలు ఇవ్వాలంటూ పేర్కొనడంతో తన వద్ద ఉన్న గోలీలు ఇచ్చాడు. దానిని ఫోటోలు తీసి అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు నరేష్‌ను అరెస్టు చేసి డ్రగ్స్ అమ్ముతున్నావంటూ జైలులో పెట్టారు. దాదాపు రెండేళ్లుగా ఆయన అక్కడే జైలు జీవితం గడుపుతున్నారు. దీంతో ఆయనపై ఆధారపడిన కుటుంబసభ్యులు బిక్కుబిక్కుమంటున్నారు. అయితే నరేష్‌పై డ్రగ్స్ అమ్ముతున్న కేసు మోపడంతో అక్కడి కోర్టు నరేష్‌కు 24 ఏళ్ల జైలు శిక్ష విధించిందని ప్రవాస కార్మిక నాయకుడు కడార్ల రంజిత్ కుమార్ పేర్కొన్నారు. ఆయన ఇప్పట్లో వచ్చే అవకాశం లేకపోవడంతో భారత కౌన్సలేట్‌కు, ప్రధాన మంత్రికి కూడా విన్నపాలు చేశామని తెలిపారు. 2014, డిసెంబర్ 22 నుంచి భారత కౌన్సులేట్‌తో సంప్రదింపులు చేస్తున్నామని, అయినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. నిజానికి 2011లో ఖైదీల బదిలీ ఒప్పందం జరిగినప్పటికీ అది అమలుకు నోచుకోవడం లేదు. ఒకవేళ ఒప్పందం అమలైతే నరేష్‌ను హైదరాబాద్ జైలుకు తరలించే వెసులుబాటు ఉంటుంది. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ పట్ల తెలంగాణ ప్రభుత్వం మానవత్వంతో వ్యహరించాల్సిన అవసరం ఉంది. అబుదాబి ప్రెసిడెంట్ షేక్ ఖలీఫా బిన్ జాహెద్ అల్ నహియాన్ ఇటీవల ఈద్ అల్ ఆదా సందర్భాన్ని పురస్కరించుకుని 803 మంది ఖైదీలకు క్షమాభిక్ష అందించారు. వీరంతా జైలు శిక్ష అనుభవిస్తున్నవారు. ఆయా ఖైదీలకు సం బంధించి సెటిల్‌మెంట్లు, ఆర్థిక పరమైన విషయంపై ఖలీఫా వివిధ శాఖలకు స్పష్టమైన ఆదేశాలు అందించారు. తెలిసో, తెలియక చేసిన తప్పులకు జైలు శిక్ష ఎదుర్కొంటున్న ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించడం వల్ల వారిలో మార్పు రావడంతో పాటు ఖైదీల కుటుంబాల్లో ఆనందం నింపాలనే ఆలోచనతో ఖలీఫా నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇందులో జగిత్యాల మండలంలోని కన్నాపూర్‌కు చెందిన మోటం నరేష్‌కు కూడా అవకాశం కల్పించాలని ఇండియన్ కౌన్సులేట్ అధికారి తగు చర్యలు తీసుకోవాలని రంజిత్ కుమార్ కోరుతున్నారు.



రోదిస్తున్న నరేష్ భార్యా పిల్లలు, తల్లి (ఇన్‌సెట్లో నరేష్)

వేర్వేరు ప్రాంతాల్లో ఉరేసుకొని ఇద్దరు ఆత్మహత్య

వీణవంక: మండంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారి మధునయ్య (38) అనే వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం...కొంతకాలంగా మధునయ్య కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఆసుపత్రికి వెళ్లిన తగ్గకపోవడంతో మనస్థాపానికి గురైన మధునయ్య ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దామోదర్‌రెడ్డి తెలిపారు.

చందుర్తిలో...

మండలంలోని జోగాపూర్ గ్రామంలో సంతానం కలగడం లేదని మనోవేదనకు గురైన ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కాదాసు కమలాకర్ (42) అనే వ్యక్తికి మొదటి భార్య చనిపోవడంతో కోరుట్ల మండలం కల్లూరుకు చెందిన పద్మ అనే మహిళతో రెండో వివాహం చేసుకున్నాడు. గతంలో కూడా పిల్లలు కలగడం లేదని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. మంగళవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిన కమలాకర్ బుధవారం ఉదయం గ్రామశివారులోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఠాణా నుంచి దొంగ పరారీ

జగిత్యాల టౌన్ : పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి ఓ దొంగ కళ్లుగప్పి పారిపోయినట్లు తెలిసింది. జంబిగద్దె ప్రాంతానికి చెందిన సదరు వ్యక్తి గతంలో ఓ బైక్ దొంగతనం కేసుతో పాటు, ఇటీవల పార్క్ దగ్గర దొంగతనం చేసినట్లు పోలీసులు సీసీ పుటేజీ ద్వారా ఆధారాలు సేకరించారు. ఆయనను అదుపులోకి తీసుకుని విచారిస్తుండగా, పోలీసుల కళ్లుగప్పి పారిపోయినట్లు తెలిసింది. దీనిపై సీఐ ప్రకాష్‌ను వివరణ కోరగా అలాంటిదేమీ లేదు. దొంగ కాదు.. విచారణ కోసమే తీసుకువచ్చి వదిలిపెట్టామన్నారు.

పెంబట్లలో కలకలం

● దుబ్బరాజన్న ఆలయ ప్రధాన అర్చకుడు ఆత్మహత్యాయత్నం

సారంగాపూర్ : మండలంలోని పెంబట్లలో కలకలం రేగింది. గ్రామంలో ఉన్న దుబ్బరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకునిగా పనిచేస్తున్న శానకొండ కైలాసం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి అడ్డుకున్నారు. గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శానకొండ కైలాసం చాలాకాలంగా శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకునిగా పని చేస్తున్నాడు. ఆయనకు ఆలయ సమీపంలోనే కొంతభూమి ఉంది. ఇటీవల ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కమిటీ నిర్ణయించగా, దేవాలయానికి ఎదురుగా ఉన్న కొంతభూమిని ఆలయ అభివృద్ధి కోసం ఉచితంగా ఇస్తానని ప్రధాన అర్చకుడైన శానకొండ కైలాసం ముందుకు వచ్చాడు. ఈమేరకు బుధవారం ఆ భూమిలో ఉన్న టేలాలను తొలగించే ప్రక్రియను గ్రామస్థులు చేపట్టారు. లీజుకు తీసుకున్నవారు కొంతగడువు కావాలని కైలాసంను కోరడంతో కొద్దిరోజులు ఆగాలంటూ గ్రామస్థులకు సూచించారు. దీంతో గ్రామస్థులకు, ఆలయ ప్రధాన అర్చకునికి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్థాపం చెందిన ప్రధానఅర్చకుడు కైలాసం బుధవారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించగా, స్థానికులు గమనించి అడ్డుకున్నారు. ఈ సంఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆటో డ్రైవర్‌కు రెండున్నర నెలల జైలుశిక్ష

కరీంనగర్ క్రైం : మోతాదుకు మించి అధికంగా మద్యం సేవించి ఆటో నడుపుతూ పోలీసుల తనిఖీలలో పట్టుబడిన ఆటో డ్రైవర్‌కు రెండున్నర నెలల జైలు శిక్షను విధిస్తూ కరీంనగర్ కోర్టు బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. కరీంనగర్ ట్రాఫిక్ సీఐ ఎస్ సదానందం తెలిపిన వివరాల ప్రకారం....కరీంనగర్‌లో ని కార్ఖనగడ్డ ప్రాంతానికి చెందిన షేక్ యూసుఫ్(28) కు రెండు నెలల 18 రోజుల జైలుశిక్షను విధిస్తూ క రీంనగర్ అడిషనల్ పిడిఎం కోర్టు జడ్జి ఏప్రదీప్ తీర్పు ను వెలువరించారు. కరీంనగర్‌లోని బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద ఏప్రిల్ నెలలో కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో షేక్ యూసుఫ్ మద్యం సేవించి ఆటో నడుపుతూ బ్రీత్‌ఎనలైజర్ పరీక్షలో 142 శాతం ఆల్కాహాల్ ఉన్నట్లు దొరికిపోయా డు. ఆ తరువాత అతనికి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి కోర్టులో హాజరుపరిచిన సందర్భంలో తను మద్యం సేవించలేదని యూసుఫ్ వాదించాడు. దీంతో కేసు వాయిదా నడిచింది. ఈకేసులో బుధవారం యూసు ఫ్ హాజరుకాగా వాదనల అనంతరం రెండునెలల 18 రోజుల జైలు శిక్షను విధిస్తూ జడ్జి తీర్పు వెలువరించారు. ఇలాంటి కేసుల్లో ఇంత వరకు రెండున్నర నెలల శిక్షవిధించటం ఇదే మొదటిదని పోలీసులు తెలిపారు.

బీజేపీ పోరుబాట

● అర్హులందరికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్

● తహసీల్ కార్యాలయం ఎదుట ఆందోళన



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

డబుల్ బెడ్‌రూంల ఇళ్ల పథకం, దళితులకు మూడెకరాల భూమి అంశాలను భారతీయ జనతా పార్టీ పోరాట అస్త్రాలుగా ఎంచుకుంటున్నది. ఈ రెండు పథకాల అమలు తీరును ప్రశ్నిస్తూ ప్రజాందోళనలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయంగా బలోపేతం కావాలని వ్యూహం రూపొందించుకున్నది. ఇందులో భాగంగానే కరీంనగర్ జిల్లాశాఖ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో బుధవారం రామంచ నుంచి చిగురుమామిడి తహసీల్ కార్యాలయం వరకు 12 కిలోమీటర్ల పొడవునా పాదయాత్ర నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ పాదయాత్రను ప్రారంభించారు.

● **డబుల్ బెడ్‌రూం ఇళ్లపై..**

చిగురుమామిడి మండలం రామంచలో 460 కుటుంబాలుండగా, 40 ఇళ్లను మాత్రమే మంజూరు చేసి ఇప్పటి వరకు ఒక్క ఇంటిని కూడా నిర్మించకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ ఉపకులమైన మాస్టీ కులస్థులకు 40 ఇళ్ల కాలనీ మంజూరు చేస్తామని చెప్పి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కేవలం ఆరు ఇళ్లు కేటాయించారు. మిగతా 34 ఇళ్లు ఇతర కులాల వారికి మంజూరు చేయడంపై ఆ కులస్తులు ఆందోళనబాట పట్టారు. జిల్లా వ్యాప్తంగా 5,284 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు కాగా మూడున్నర సంవత్సరాల్లో కేవలం 279 ఇళ్ల నిర్మాణం మాత్రమే చేపట్టారు. ఇందులో ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన చిన్నముల్కనూరులో 200 ఇళ్లను పూర్తి చేశారు. ఈ గ్రామంలో కూడా మరో 47 ఇళ్లు పూర్తి చేయాల్సి ఉన్నది. మంజూరైన ఇళ్లలో ఒక శాతం కూడా పూర్తి కాలేని పరిస్థితి జిల్లాలో నెలకొని ఉన్నది. దీంతో జిల్లావ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది.

● **గ్రామ గ్రామాన పాదయాత్రలు..**

ఈ అసంతృప్తిని బీజేపీ అనుకూలంగా మలుచుకునేందుకు ఆందోళన కార్యక్రమంగా తీర్చిదిద్దాలని భావించి మహా పాదయాత్రకు రూపకల్పన చేసింది. రామంచ నుంచి రాష్ట్ర రాజధాని వరకు డబుల్ బెడ్‌రూంల ఉద్యమం అనే పేరిట ముందుకు తీసుకపోవాలని జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రణాళిక రూపొందించారు. పలు గ్రామాల నుంచి పాదయాత్రలు నిర్వహించి తహసీల్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి గ్రామంలో ఆందోళన కార్యక్రమం చేపట్టి అర్హులైన ప్రజలందరి నుంచి డబుల్ బెడ్‌రూంల ఇళ్ల కోసం దరఖాస్తులు సేకరించి తహసీల్దార్లకు అందించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. రామంచలో 200 మంది అర్హులు డబుల్ బెడ్‌రూంల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. రామంచ గ్రామస్థులతోపాటు బీజేపీ కార్యకర్తలు రామంచ నుంచి ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన చిన్నముల్కనూరు మీదుగా చిగురుమామిడి తహసీల్ కార్యాలయం వరకు 12 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. సుమారు 500 మంది ఈ యాత్రలో పాల్గొనగా ఇందులో అత్యధికులు మహిళలే కావడం విశేషం. పాదయాత్రలో ప్రధానంగా కేంద్రం రాష్ట్రానికి విడుదల చేస్తున్న నిధులు, వివిధ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి కేంద్రం 90 వేల ఇళ్ల నిర్మాణాల కోసం ఒక్కొక్క ఇంటికి లక్షా 60 వేల రూపాయల చొప్పున మంజూరు చేస్తే తెలంగాణ ప్రభుత్వం ఇళ్ల మంజూరు చేయకుండా తన వంతు వాటాగా డబ్బు ఇవ్వకా డబుల్ బెడ్‌రూంల ఇళ్లు పూర్తికాకుండా చేస్తున్నదని ప్రజలకు నొక్కిచెప్పారు. రైతు సమన్వయ సంఘాల పేరిట టీఆర్‌ఎస్ వారితో కమిటీలు వేసి రైతులను భూముల విషయంలో బెదిరిస్తూ తమ చెప్పుచేతల్లో ఉంచుకోవడానికి చూస్తున్నారని ప్రజల్లో ప్రచారం చేస్తున్నారు.

● **హామీలను విస్మరిస్తున్న ముఖ్యమంత్రి..**

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి

మహాపాదయాత్రను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఆశచూపి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ దాన్ని అమలు చేయడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కేంద్రం 90 వేల ఇళ్లకు నిధులు విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టకుండా ప్రజలను మభ్యపెడుతున్నదని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకుండా వారిని మరోసారి దగా చేసిందని అన్నారు. కేజీ టు పీజీ విద్య ఎక్కడా అమలు చేయడం లేదని, ముఖ్యమంత్రి దత్తత గ్రామాన్ని తమ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడానికి వెళ్తే అప్రజాస్వామికంగా దౌర్జన్యం చేశారన్నారు. దళితులకు డబుల్ బెడ్‌రూంల ఇళ్లేమోకాని కేసీఆర్ మాత్రం కరీంనగర్, గజ్వేల్, హైదరాబాద్‌లో మూడు ఇళ్లు నిర్మించుకొని ప్రజలకు మొండిచేయి చూపించారని ఆరోపించారు. నిరుద్యోగులందరికి కొలువులు ఇస్తామని చెప్పి తన కుటుంబంలోని నలుగురు మంత్రి పదవులు పొందారని ఎద్దేవా చేశారు.

● **డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేంత వరకు పోరాడతాం: బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి**

చిగురుమామిడి: అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేంత వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని బీజేపీ జిల్లా అద్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని రామంచ నుంచి చిగురుమామిడి తహసీల్దార్ కార్యాలయం వరకు దాదాపు 12 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. రామంచకు చెందిన 200ల మంది డబుల్ బెడ్‌రూంల కోసం అర్జీలు పెట్టుకున్న దరఖాస్తులతో పాటు వినతిపత్రాన్ని తహసీల్దార్ గడ్డం సుధాకర్‌కు అందచేశారు. ఆయన మాట్లాడుతూ రామంచలోని దళిత ఉపకులమైన మాష్టి వారికి స్థానిక ఎమ్మెల్యే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇప్పిస్తామని హమీ ఇచ్చి నెలలు గడిచినా అమలు కాలేదన్నారు. గ్రామానికి మొదట్లో 40 ఇళ్లను మంజూరు చేస్తున్న ట్లు ప్రకటించి డ్రా పద్ధతి ద్వారా ఎస్సీలకు 5, ఎస్సీ లకు 5, మాష్టిన్‌లకు 13, ఎస్టీలకు 2, బీసీలకు 5, ఇతరులకు 2, ఒడ్డెరలకు 2, మరొకొన్ని ఇతరులకు కేటాయించినట్లు అనధికారికంగా ప్రకటించారే తప్ప పూర్తిస్థాయి నేటి వరకు అమలు కాకపోవడం శోచనీయమన్నారు. మాష్టిన్ కాలనీలో నివసిస్తున్న దాదాపు 150-200ల మందికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాద్యాక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొరివి వేణుగోపాల్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, హన్మండ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిని మల్లేశం, జిల్లా దళిత మోర్చ అధ్యక్షుడు జేరిపోతుల శంకర్, రాష్ట్ర మహిళా మోర్చ కౌన్సిల్ సభ్యురాలు సుజాతరెడ్డి, రాష్ట్ర నాయకురాలు లక్కిరెడ్డి తిరుమల, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ బసీర్, బీజేపీ మండల అధ్యక్షుడు ముక్కెర సదానందం, దలిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మంద శ్రీనివాస్, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శ అచ్చర వీందర్, ఎంపీటీసీ జక్కుల-రవీందర్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షరీఫ్, బండి యాదిరెడ్డి, కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, విద్యాసాగర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సందీప్, మత్సకార్మిక సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూన శంకరయ్య, పైస మల్లయ్య, లక్ష్మణ్, అనిల్, డైఫ్ శ్రీను, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ఆశలు సజీవం...

● శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న వరద ఉధృతి

● 33.763 టీఎంసీలకు చేరుకున్న నీటిమట్టం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: వర ప్రదాయినిపై ఆశలు పెరుగుతున్నాయి. మొన్నటివరకు నీరు లేక వెలవెలబోయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం మెల్లమెల్లగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్ట్‌లోకి నీరు వచ్చి చేరుతోంది. మూడు రోజులుగా మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో బుధవారం ప్రాజెక్ట్‌లోకి 40 వేల క్యూసెక్కులకు పైగా నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్ట్ నీటిమట్టం 33.763 టీఎంసీలకు చేరుకుంది. బుధవారం తెల్లవారుజామున ప్రాజెక్ట్‌లోకి 40,602 క్యూసెక్కుల వరద నీరు రాగా, ఉదయం 6 గంటలకు నీటిమట్టం 32.700 టీఎంసీ (1071.80 అడుగులు)గా ఉంది. మధ్యాహ్నం 11 గంటలకు ఇన్‌ఫ్లో 32,958 క్యూసెక్కులకు తగ్గింది. ఆ



శ్రీరాంసాగర్‌లో పెరిగిన నీటిమట్టం


తర్వాత కాస్త తగ్గి 30,216 క్యూసెక్కులకు పడిపోయింది. రాత్రి 6 గంటలకు ప్రాజెక్ట్‌లోకి 29,435 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. దీంతో ప్రాజెక్ట్‌లోకి 24 గంటల్లో నాలుగు టీఎంసీల నీటిమట్టం పెరిగింది. మంగళవారం రాత్రి ప్రాజెక్ట్ నీటిమట్టం 29.934 టీఎంసీలు ఉండగా, బుధవారం రాత్రి 6 గంటల వరకు 33.763 టీఎంసీలకు చేరుకుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 90.31 టీఎంసీ(1091 అడుగులు)లు కాగా, బుధవారం రాత్రి వరకు 33.763 టీఎంసీ (1072.30 అడుగులు)గా ఉంది. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 35.465 టీఎంసీ(1073.10 అడుగులు)లుగా ఉంది. ఇప్పటివరకు ఈ సీజన్‌లో ప్రాజెక్ట్‌లోకి 28 టీఎంసీల నీరు వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.




సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సీపీఎస్ రద్దుకు పోరుబాట..

● తెలంగాణ సాధన తరువాత ఉద్యోగ, ఉపాధ్యాయుల మరో ఉద్యమం ● నేడు జిల్లా వ్యాప్తంగా భారీగా బైక్ ర్యాలీలు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : తెలంగాణ సాధన కోసం గతంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమబాటను పట్టారు. ఇప్పుడు మళ్లీ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రోడ్డు ఎక్కనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల కోసం తప్పని సరి చేసిన సీపీఎస్ విధానా న్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తూ తీసుకున్న తప్పుడు నిర్ణయంపై ఉద్యోగ, ఉపాధ్యాయు లు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం పాత పెన్షన్ విధానంపై మొగ్గు చూపకపోవడంతో ఉద్యోగులంతా డిమాండ్ల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా పోరుబా టను పట్టారు. ఈనెల 31న రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లావ్యాప్తంగా భారీర్యాలీతో ప్రభుత్వంపై నిరసనలు తెలపడానికి సిద్ధమయ్యారు. అదే క్రమంలో సెప్టెంబర్ 1న జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించి పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని నిర్ణయించారు. ఇందుకోసం సామూహిక సెలవులను పెడుతూ ఇప్పటికే అయా శాఖల ఉన్నత అధికారులకు లేఖలను అందించారు.



సీపీఎస్ రద్దు కోసం తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన

20 రోజులుగా సీపీఎస్ రద్దు చేయాలని అన్ని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు ఏకతాటిపైకి వచ్చి నల్ల బ్యాడ్జీలతో మండల కేంద్రాల్లో ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు తెలిపారు. మూడు దశాబ్దాల పాటు ఎన్నో కష్టాలకు ఓర్చి ఉద్యోగాలు చేస్తున్న వారికి పీఎఫ్, గ్రాట్యూటీ ఇతర ప్రయోజనాలు దక్కేవి. చివరి క్షణంలో పిల్లల చదువులకు పెళ్లిళ్లకు ఆసరా అయ్యేవి. కానీ సీపీఎస్ విధానం వల్ల రిటైరయ్యే సమయానికి ఆసరాగా ఉండే పెన్షన్ కూడా ఎంత వస్తుందో తెలియని పరిస్థితులు ఉన్నాయి. దీంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆందోళనలు తీవ్రతరం చేశారు.

● సీపీఎస్ మీద వచ్చిన జీవోలు వాటి సంగతులు...

కేంద్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ విధానాన్ని జనవరి 1, 2004లో తీసుకవచ్చింది. దానికి అనుగుణంగా సెప్టెంబర్ 1, 2004 నుంచి మన ప్రభుత్వం జీవో 3ను విడుదల చేయడం మొదలు పెట్టింది. జీవోఎంస్ నంబర్ 653, ఫైనాన్స్ పెన్షన్ 1, ఇది 22 సెప్టెంబర్ 2004న అసెంబ్లీలో తీర్మానం చేశారు. దీని ప్రకారం 1 సెప్టెంబర్ 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన వారికి రివైజ్‌డ్ పెన్షన్ రూల్స్ 1980 వర్తించవు. దీనివల్ల గ్రాట్యూటీ, కమ్యూటేషన్ కోల్పోతారు. జీవో నంబర్ 654 ప్రకారం కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగంలో చేరిన వారందరికీ జీపీఎఫ్ రూల్స్ వర్తించవు. పెన్షన్, ఫ్యామిలి పెన్షన్ రాదు. సీపీఎస్ చందా నెలనెలా తమ జీతం నుంచి రికవరీ చేస్తారు. చందా బేసిక్ డీఏ మీద 10 శాతం నిర్ణయిస్తారు. ఉద్యోగులు చందా కు సమానంగా ప్రభుత్వం తమ వాటాను జమ చేస్తుంది. రెండు మొత్తాలను న్యూ పెన్షన్ స్కీం ట్రస్ట్ కు జమచేస్తారు. వీటిని ఎస్‌బీలో 34 శాతం, యూటీ ఐ 32 శాతం, ఎల్ఐసీ 34 శాతం ద్వారా వివధ పథకాల్లో పెట్టుబడులు పెడతారు. దానిపై వచ్చిన మొత్తాన్ని పదవీ విరమణ పొందిన నాటికి జమ అయిన మొత్తంలో 60 శాతం ఉద్యోగికి చెల్లిస్తారు. 40 శాతం యూనిటీ షేర్‌లో పెట్టుబడులు పెట్టాల్సి వస్తుంది.

పాత పెన్షన్ విధానం కొనసాగించాలి

- అయ్యన్నగారి హరికృష్ణారెడ్డి, సీపీఎస్‌టీఈఏటీఎస్ జిల్లా అధ్యక్షుడు



ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానంను ఎత్తివేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన ఉద్యోగుల పట్ల ప్రభుత్వం ఇలా వ్యవహరించడం సమంజసం కాదు. తక్షణమే 653. 654. 655 జీవోలను రద్దుచేసి ఉద్యోగులు కోరుకున్న విధానాన్ని అమలు చేయాలి.

రద్దు చేసేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తాం

- హన్మాండ్ల భాస్కర్, టీసీపీఎస్ఈఏ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

సీపీఎస్ విధానం రద్దు చేసేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తాం. ఉద్యోగుల హక్కులను కాలరాసే విధంగా సీపీఎస్ విధానం ఉంది. ఈ విధానం వల్ల ఉద్యోగి మరణిస్తే కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉంది. షేర్‌మార్కెట్‌పై ఆధారపడాలని నిర్ణయించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు.

● సీపీఎస్ అంటే ఏమిటి..?

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పీఎఫ్ స్థానంలో సరికొత్త విధానం సీపీఎస్ చేరింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రవేశపెట్టిన నూతన విధానం వల్ల ఉపాధ్యాయ, ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కోనున్నారు. 2004 సంవత్సరం తరువాత వచ్చిన ఉద్యోగులంతా సీపీఎస్ పరిధిలోకి వస్తారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసమే ఈ విధానం తీసుకవచ్చారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ తప్పనిసరి చేయాల్సిన పని లేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు అనాలోచితంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను కూడా సీపీఎస్ పరిధిలోకి తీసుకవస్తూ జీవోలను జారీ చేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సెప్టెంబర్ 1న అమల్లోకి తెచ్చిన ఈ విధానంలో అనేక లోపాలున్నాయి. సీపీఎస్‌లో సర్వీస్ మొత్తం ఉద్యోగుల నుంచి మినహాయించుకున్న దానికి ప్రభుత్వ వాటాను కలిపి 60శాతం మాత్రమే ఉద్యో గులకు తిరిగి చెల్లిస్తారు. అందులో 30 శాతం మేరకు పన్ను కింద మినహాయించుకుంటే మిగిలిన 40 శాతాన్ని షేర్‌మార్కెట్‌లో ప్రభుత్వమే పెట్టుబడులుగా పెడుతుంది. ఉద్యోగికి 70 సంవత్సరాలు వచ్చిన తరువాత చెల్లిస్తారు. ఆలోగా మరణిస్తే ఉద్యోగి కుటుంబానికి అందుతుంది. కానీ సీపీఎస్ విధానం తీసుక వచ్చి 13 ఏళ్లు గడిచినా ఇంత వరకు మార్గదర్శకాలను రూపొందించలేదు.

సీపీఎస్ విధానం వల్ల ప్రస్తుత పీఆర్సీ ప్రకారం గ్రాట్యూటీ రూ.12లక్షలు కూడా వచ్చే అవకాశం లేదు. కుటుంబ పెన్షన్‌కు అవకాశం లేదు. రిటైర్‌మెంట్ అవగానే పెన్షన్ రాదు. 58 సంవత్సరాల వయసు నుంచి పెన్షన్ మొదలుకావాల్సి ఉండగా 70 సంవత్సరాలు వచ్చేవరకు కూడా పెన్షన్ రాదు.

● పాత పెన్షన్ విధానం ఇలా ఉండేది..

ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యనిధి కోసం తమవతంతు ప్రతి నెలా కొంత దాచుకుంటే దానికి ప్రభుత్వం మరికొంత మ్యాచింగ్ కలిపి జమ చేస్తుంది. పదవీ వీరమణ తర్వాత వడ్డీతో సహా పీఎఫ్ పొందేవారు. ఉద్యోగి హోదాను బట్టి పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్, కమ్యూ టేషన్‌లు పొందేవారు.

నిరంతరం.. జనహితం..

● రోజూ విన్నపాల స్వీకరణ ● ఫోన్, వాట్సప్, మెయిల్ ద్వారా ఫిర్యాదులు
● త్వరలో జనహితం వెబ్‌సైట్ ప్రారంభం



అధికారులతో జనహితంపై చర్చిస్తున్న కలెక్టర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రజావాణి కోసం ఎదురు చూడనవసరం లేదు. ప్రతి రోజు సమస్యలను అందించే విధంగా జనహితను త్వరలో ప్రారంభించనున్నారు. పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు త్వరలో ప్రారంభించే జనహిత యాప్‌పై బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కృష్ణభాస్కర్, ఐటీ విభాగం ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వాహనాల ద్వారా సోమవారం మాత్రమే కలెక్టరేట్‌కు వచ్చి ప్రజావాణిలో అర్జీలు పెట్టుకునే పరిస్థితికి తెర పడిందన్నారు. సామాన్యుడు ఎక్కడినుంచైనా పనిదినాల్లో సమస్యలను విన్నవించుకొని సత్వర పరిష్కారం పొందే లాగా జనహిత ఆన్‌లైన్ సేవలను సిద్ధం చేశామన్నారు. సూర్యాపేట జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభమైన జనహిత ద్వారా ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. 'జనహిత' వెబ్ పోర్టల్ కాల్‌సెంటర్‌కు అనుసంధానమై ఉంటుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఉండే జనహిత రూపకల్పన బాధ్యతలు ఐటీ శాఖ నిర్వహిస్తుంది. ఆన్‌లైన్ ద్వారా ఫోన్, ఎస్ఎంఎస్, వాట్సప్, ఈ మెయిల్ ద్వారా సమస్యలు తెలియజేస్తే నిర్ణీత కాలంలో సమస్యలు పరిష్కరిస్తారు. దీనికి సంబంధించిన కేంద్రం ఏర్పాటుకు గదులను సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ యాస్మిన్ భాషా, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్, ఐటీ విభాగం ప్రతినిధులు మనోరంజన్, సత్య, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

సంకల్పంతోనే పనులు సాకారం

● 1 నుంచి రెవెన్యూ గ్రామాల వారీగా భూ సర్వే
● కలెక్టర్ కృష్ణభాస్కర్



ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, తదితరులు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : సంకల్పంతోనే పనులు సాకారమవుతాయని రైతులు పంటలు బాగా పండించడానికి సాగునీరు అందించడానికి కృషి చేస్తున్నామని కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. బుధవారం పొదుపు భవన్‌లో ఆత్మ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'సంకల్పంతో సాకారం' అనే కార్యక్రమంలో భాగంగా సంకల్పం చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ ఒకే పంటను పండిస్తే ధర పడిపోయే అవకాశం ఉందని.. అలా కాకుండా క్రాప్ కాలనీలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లా వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ రైతు సమన్వయ సంఘాలను గ్రామా మండల, రాష్ట్ర స్థాయిలో సెప్టెంబర్ 1నుంచి 9వ తేదీవరకు ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ 15వరకు రెవెన్యూ గ్రామాల వారీగా రెవెన్యూ శాఖ భూ సర్వే నిర్వహిస్తుందని అన్నారు. వీటి ఆధారంగానే 2018 ఖరీఫ్ నుండి ఎకరానికి నాలుగు వేలు పెట్టుబడిని ప్రభుత్వం అందించబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, కిరణ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షం

జిల్లా వ్యాప్తంగా 8.4 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. జిల్లాలోని రుద్రంగిలో 0.5 మిల్లీ మీటర్లు, చందుర్తిలో 2.55మిల్లీ మీటర్లు, వేములవాడ రూరల్‌లో 9.4మిల్లీమీటర్లు, బోయినపల్లిలో 14.55మిల్లీ మీటర్లు, వేములవాడలో 25.4 మిల్లీ మీటర్లు, సిరిసిల్లలో 6.1మిల్లీ మీటర్లు, ఎల్లారెడ్డిపేటలో 16.55మిల్లీ మీటర్లు, గంభీరావుపేటలో 5.75మిల్లీ మీటర్లు, ముస్తాబాద్‌లో 1.8 మిల్లీ మీటర్లు, తంగళ్ళపల్లిలో 2.5మిల్లీ మీటర్లు, ఇల్లంతకుంటలో 0.1 మిల్లీమీటర్ల శాతం వర్షం పడింది.

సీపీఎస్ విధానాన్ని

రద్దు చేయాలంటూ ఆందోళన

● కలెక్టరేట్ ఎదుట టీఎన్‌జీవోస్ ఉద్యోగుల ధర్నా

సిరిసిల్ల రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలంటూ బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట టీఎన్‌జీవోఎస్ ఉద్యోగులు ధర్నా చేపట్టారు. టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉద్యోగులు బైక్‌ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ శుక్రవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలపడంతోపాటు ర్యాలీలు నిర్వహించాలని కోరారు. జిల్లా కార్యదర్శి గాజుల సుదర్శ న్, జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రవీణ్ కుమార్, కోమురయ్య, కామేశ్వర్, రీహాజ్, నాగరాజ్, శ్రీనివాసరావు, రామకృష్ణ, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వాహీదోద్దిన్, జయంత్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఆధార్ అనుసంధానంతో ఎరువుల పంపిణీ

● కలెక్టర్ కృష్ణభాస్కర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల: ఆధార్ అనుసంధానంతో రైతులకు ఎరువుల పంపిణీ చేయడంతోపాటు ఈపాస్ ద్వారా విక్రయాలు జరుపుతాయని కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. బుధవారం సిరిసిల్ల పొదుపు భవన్‌లో ఎరువుల విక్రయదారులకు ఈ-పాస్ మిషన్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అందించే ఎరువుల సబ్సిడీపై పారదర్శకత కోసం ఈ విధానాన్నే భారత ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ విధానంలో రైతులు ఆధార్ కార్డు నంబర్‌తో డీలర్‌ను సంప్రదించి ఈపాస్ ద్వారా బిల్లు తీసుకొని ఎరువులను పొందాలన్నారు. కేడీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎరువులను, విత్తనాలను, పెట్టుబడిని ఉచితంగా అందిస్తోందన్నారు. రైతులు ఈ-పాస్ విధానాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, ఏవో అనిత తదితరులు పాల్గొన్నారు.

విఘ్న రాజాయ..
విభిన్న రూపాయ

జిల్లా వ్యాప్తంగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సిరిసిల్ల, వేములవాడ, బోయిన్‌పల్లి, చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి, ఇల్లంతకుంట, కోనరావుపేట, తంగళ్లపల్లి, వీర్నపల్లి, ముస్తాబాద్, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాల్లో వాడవాడలా గణనాథుడు కొలువుదీరాడు. వినాయకుని ఆకృతులు చూడ ముచ్చటగా ఉన్నాయి. ఈ సారి వేడుకల్లో మండపాలను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. విభిన్న రూపాల్లో ఉన్న గణనాథుల విగ్రహాలు అకట్టుకుంటున్నాయి.



రాజన్న ఆలయంలో కొలువుదీరిన గణపయ్య



ఎల్లారెడ్డిపేటలో



సిరిసిల్ల మార్కెట్ ఏరియాలో



సిరిసిల్ల గాంధీనగర్‌లో



వేములవాడలోని బోనాల వీధిలో..



వేములవాడ రూరల్ ఏరియాలోని గణపతి



సిరిసిల్ల వెంకంపేటలో మట్టితో చేసిన రైతు వినాయకుడు



మెహెర్‌నగర్‌లో



సిరిసిల్లలోని శాంతినగర్‌లో



ఇల్లంతకుంటలో



కోనరావుపేటలో



వేములవాడలోని యంగ్ స్టార్ యూత్ వారి మట్టి గణపతి



సాయినగర్‌లో



నెహ్రూనగర్‌లో ఆకట్టుకుంటున్న వినాయక మండపం



రాజన్న యూత్ వారి 23 అడుగుల ఎత్తైన భారీ గణపయ్య



అశోక్‌నగర్‌లో



సిరిసిల్ల మెహెర్‌నగర్‌లో



రుద్రంగిలో



సిరిసిల్ల బీవైనగర్‌లో



ముస్తాబాద్‌లో



మీకు తెలుసా?
వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!
మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి
అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాల పై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటి పైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలం లోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.


విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్స్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1950



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1960



1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K

YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY


చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: ఉద్యమం
జంతర్‌మంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సౌభాగ్యం 4. మెరుపు

రంగుల్లోకం



టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

రేపే బ్రహ్మాండమైన విడుదల



వరంగల్

లక్ష్మణ్ 70 ఎ/సి - వరంగల్
అశోక 70 ఎ/సి - హన్మకొండ
భవాని 70 ఎ/సి - కాజీపేట
రామ్‌రాజ్ 70 ఎ/సి - నర్సంపేట్
శ్రీనివాస - మహబూబాబాద్
ఆనంద్ 70 ఎ/సి - భూపాలపల్లి
కాకతీయ 70 ఎ/సి - పరకాల
దేవి 70 ఎంఎం ఎ/సి - జనగాం
వెంకటేశ్వర 70 ఎ/సి - తొర్రూర్
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల 70 ఎ/సి - ములుగు
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డొర్నకల్
మెహర్‌రంగ ఎ/సి - పసర
సూర్య కళామందిర్ ఎ/సి- నెక్కొండ
బాలాజీ 70 ఎ/సి - చేర్యాల
తిరుమల 70 ఎ/సి - పాలకుర్తి
నారాయణ 70 ఎ/సి - హసన్‌పర్తి
మోహన్ 70 ఎ/సి - కేసముద్రం
లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
అన్నపూర్ణ 70 ఎ/సి - చేల్పూర్

ఖమ్మం

శ్రీనివాస 70 ఎ/సి - ఖమ్మం
ఆదిత్య 70 ఎ/సి - ఖమ్మం
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
పరమేశ్వరి ఎ/సి- కొత్తగూడెం
వేణుగోపాల్ ఎ/సి- పాల్వంచ
ఉదయ్‌భాస్కర్ ఎ/సి- భద్రాచలం
సాయిబాలాజీ ఎ/సి - సత్తుపల్లి
శ్రీనివాస 70 ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
వెంకటదుర్గా ఎ/సి- అశ్వారావుపేట్
లక్ష్మి శ్రీనివాస ఎ/సి- మధిర
వాసవి 70 ఎ/సి - మధిర
సత్యభాస్కర్ ఎ/సి - మణుగూర్
వాసవి 70 ఎ/సి - వైరా
నరసింహా ఎ/సి - ఎన్కూర్
రఘు పిక్చర్ ప్యాలెస్ - చెర్ల
బాలాజీ 70 ఎ/సి - దమ్మపేట్
జగదాంబ ఎ/సి- వెంకటాపురం
శివం 70 ఎ/సి - సారపాక
దుర్గా 70 ఎ/సి - బోనకల్

కరీంనగర్

తిరుమల ఎ/సి - కరీంనగర్
మమత 70 ఎ/సి - కరీంనగర్
శ్రీరామ 70 ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
నటరాజ్ 70 ఎ/సి - సిరిసిల్లా
అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
శ్రీనివాస 70 ఎ/సి - పెద్దపల్లి
శివరమకృష్ణ ఎ/సి - వేములవాడ
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ ఎ/సి - హుజురాబాద్
రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్
వెంకటేశ్వర కళామందిర్ - హుస్నాబాద్
అన్నపూర్ణ 70 ఎ/సి - ముల్కనూర్
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
సారథి కళామందిర్ - కమలాపూర్
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి

నిజామాబాద్

నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
దర్శన్ డీలక్స్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
వెంకటేశ్వర ఎ/సి - ఆర్మూర్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ
సుదర్శన్ 70 ఎ/సి - భీంగల్
లక్ష్మి 70 ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర 70 ఎ/సి - పిట్లం
వెంకటేశ్వర 70 ఎ/సి - దర్పల్లి
కృష్ణ 70 ఎ/సి - నందిపేట్
పరమేశ్వరి ఎ/సి - బిచ్‌కుంద
రామ్‌ప్రతాప్ ఎ/సి - నాగిరెడ్డిపేట

మహబూబ్‌నగర్

వెంకటేశ్వర ఎ/సి - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - మహబూబ్‌నగర్
సాయిరాజా ఎ/సి - షాద్‌నగర్
వెంకటేశ్వర 70 ఎ/సి - వనపర్తి
శ్రీనివాస 70 ఎ/సి - గద్వాల్
శ్రీరమణ 70 - నాగర్‌కర్నూల్
సాయిరామ్ ఎ/సి - అచ్చంపేట్
మనోహర్ ఎ/సి - నారాయణపేట్
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
వెంకటరమణ ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర ఎ/సి - ఆమన్‌గల్
వెంకటరమణ ఎ/సి - మక్తల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి 70 ఎ/సి - ఐజా
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కోస్గి
వెంకటేశ్వర 70 ఎ/సి - పెబ్బేరు
హైటెక్ 70 ఎ/సి - ఆత్మకూరు
సత్యనారాయణ ఎ/సి- మద్దూరు
రాఘవేంద్ర ఎ/సి- దేవరకద్ర
శ్రీనివాస 70 ఎ/సి - కడ్తాల్

నల్గొండ

పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ
వెంకటేశ్వర 70 ఎ/సి - మిర్యాలగూడ
సాయికృష్ణ 70 ఎ/సి - కోదాడ
ఓంకార్ ఎ/సి - భువనగిరి
కిషోర్ 70 ఎ/సి - సూర్యపేట
మనోజ్ 70 ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస 70 ఎ/సి - హుజూర్‌నగర్
అంజిరెడ్డి 70 ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 ఎ/సి - హాలియా
సుజన విమ్యాక్స్ ఎ/సి - చిట్యాల
మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి
లక్ష్మి ఎ/సి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - మాల్
వెంకట్రామ ఎ/సి - నేరేడుచర్ల
వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ
సత్యనారాయణ ఎ/సి - చండూరు
సాయిరామ్ ఎ/సి - పోచంపల్లి
తార 70 ఎ/సి - మోత్కూర్
ఆనంద్ రాయల్ ఎ/సి - దిండి
సాయిరామ్ - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ ఎ/సి - ఆదిలాబాద్
వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల
మయూరి ఎ/సి - మంచిర్యాల
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
తిరుమల 70 ఎ/సి - నిర్మల్
కమల 70 ఎంఎం ఎ/సి - భైంసా
వెంకటరమణ - సిరిపూర్‌ఖాగజ్‌నగర్
లక్ష్మి 70 ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సి.సి.సి శ్రీరాంపూర్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
తిరుమల ఎ/సి - ఉట్నూరు

మెదక్

సాగర్ డీలక్స్ ఎ/సి - మెదక్
మోహన్ ఎ/సి- జహీరాబాద్
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట
నటరాజ్/రుక్మిణి - సంగారెడ్డి
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర ఎ/సి - నారాయణఖేడ్
వెంకటేశ్వర ఎ/సి - జోగిపేట
సంతోష్ - రామాయంపేట్
శ్రీనివాస 70 ఎ/సి - దుబ్బాక
వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్
పావని ఎ/సి - వెల్‌దుర్తి
సంతోష్ ఎ/సి - గజ్వేల్
లక్ష్మి 70 ఎ/సి - శంకరంపేట్

రంగారెడ్డి

లక్ష్మి 70 ఎ/సి - తాండూర్
సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
సాయికృష్ణ 70 ఎ/సి - పరిగి
సాయిబాబా ఎ/సి - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ల

రాయచూర్

పూర్ణిమా ఎ/సి - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
